నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

ఈ సేవ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా సోమవారం సాయంత్రం గ్రేటర్ వరంగల్ పరిధి లోని కార్పొరేషన్ ద్వారా నిర్వహించ బడుతున్న పలు ఈ సేవ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల్లో ఆన్లైన్ లో సేకరిస్తున్న పన్నుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నక్కలగుట్ట కార్యాలయంలోని, అ శోక టాకీస్ ఎదురుగా గల, నయీమ్ నగర్ లో గల ఈ సేవ కేంద్రాలను కమిషనర్ సందర్శించి ఆయా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ఆస్తి, నీటి, చెత్తపన్ను, ట్రేడ్ లైసెన్స్‌ల వివరాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా కేంద్రాల ద్వారా వివిధ పన్నులను ఆన్లైన్లో వసూలు చేయ డం జరుగుతుందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పౌర సేవ కేంద్రాన్ని ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా 9 ఈ సేవ కేంద్రాల ద్వారా ప్రజల సౌక ర్యార్థం పన్నులు వసూలు చేస్తున్నామని త్వరలో ప్రతికేంద్రంలో రెండుపేటీఎం స్వైప్‌మెషిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు.

సొంతగూటికి చేరిన పున్నేల్ సర్పంచ్



నవతెలంగాణ-ఐనవోలు

మండలం పున్నేల్ గ్రామ సర్పంచ్ కత్తి దేవేందర్ గౌడ్ సొంత గూటికి చేరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి ఊపు ఉన్నప్పటికీ గ్రామస్థుల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ గా గెలుపొందారు. తరువాత గ్రామంలో అభివృద్ధి పనులు సకాలంలో జరగాలంటే పార్టీల ప్రమేయం ఉండకూడదని బీఆర్ఎస్ కండువా కప్పుకుని గ్రామానికి వారి సేవలందించారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడం, ఆ పార్టీ అధికారంలోకి రావడంతో తిరిగి మళ్లీ సొంత పార్టీకి చేరుకున్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్





నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. జిల్లా కలెక్ట రేట్ సమావేశ మందిరంలో సోమవారంజిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకాడేతో కలసిప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో 65 దరఖాస్తులు రాగా పంచాయితీరాజ్, రెవెన్యూ శాఖలకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో వివిధశాఖల్లో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను మానవతా దక్ప థంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరిం చలేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారుడికి రాతపూర్వకంగా తెలపాలని, అలాగే ఒకే సమస్యకు దరఖాస్తు పలుమార్లు ప్రజావాణికి రాకుండా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట, వరంగల్ ఆర్డీవో లు కృష్ణవేణి, వాసుచంద్ర, జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి, డీ ఆర్డీవో సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో బారులు తీరిన ప్రజలు

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల కోడ్ ఉన్నందున రెండు నెలల నుండి ప్రజావాణి కార్యక్రమం రద్దవుతూ వస్తుంది. ఇటీవలనే ముగిసినందున గత సోమవారం నామ మాత్రంగా ఫిర్యాదులు వచ్చాయి కానీ ఈ సోమవారం మాత్రం ప్రజావాణి ఉందని తెలుసుకొని వినతిదారులు భారీ సంఖ్య లో తరలివచ్చి తమ విన తులను బల్ది యా కమిషనర్‌కు అందజేశారు. వినతిదా రులను సిబ్బంది పంపించడంలో కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సిబ్బం దిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజా వినతులకు పరిష్కారం చూపాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమా న్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి వినతు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభా గాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇంజనీరింగ్19, హెల్త్ సానిటేషన్ 5, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 8, టౌన్ ప్లానింగ్ 33, మొత్తం 65 వినతులు వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్‌యాదవ్, ఎస్ఈలు కష్టారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నూతన ఎమ్మెల్యే గా విజయం సాధించిన కే ఆర్ నాగరాజును సోమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య హనుమకొండలోని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, నాయకులు ఎండి మహబూబ్ బాషా, బాదా నరసింగరావు, మంద రవీందర్, బెల్లం రాజు, బెల్లం కుమార్, వర్కాల కిరణ్, నాంపల్లి బిక్షపతి, యాదగిరి, వర్కాలస్వామి, ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుకు ఉపసర్పంచ్ శుభాకాంక్షలు

కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్ కుమార్, బొక్కల ప్రమోద్ లు సోమవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అయ్యప్ప పడి పూజలో అరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవ సాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్ లో సో మవారం గురుస్వామి మచ్చర్ల రజిత-స్టాలిన్, చ రణ్‌తేజ్‌ల ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్పస్వామి ప డిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎ మ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా 18 కలుశాలతో మ హా పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, గురుస్వాములు కేతిరి రాజశేఖర్, కష్ణ స్వామి, పసులాది చంద్రం, వెంకన్న, పసులాది మల్లయ్య, నాయకులు గంధ్రతి భాస్కర్, అంబాల సత్యం, కేతిరి సమ్మక్క, నేరెళ్ల సరోజన, సీతారామ స్వామి, సతీష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.


యాదవుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

గత కొన్ని సంవత్సరాలుగా యాదవులు ఎదుర్కుంటున్న స మస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట నియోజకవర్గం మ హిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ సోమవారం హైదరా బాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎంపి అంజన్ కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర యాదవుల సభలో పాల్గొని ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె వర్ధన్నపేటలో యాదవులు పలు సమస్యలతో ఎదుర్కుంటున్న నేపథ్యంలో పరిష్కారం మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి కళ్యాణం



నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని ఊకల్ గ్రామంలో గల నాగ సుబ్రహ్మణ్యే శ్వ రస్వా మి దేవాలయం లో శ్రీవల్లి, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మ హోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాదాపు వెయ్యికి పై చిలుకు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనుల విందు గా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచినపెల్లి బాబురావు, కోశాధికారి కొత్తగట్టు రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధా న అర్చకులు సముద్రాల సుదర్శనచార్యులు, వైస్ ఎంపీపీ రడంశ్రావ్య భరత్, గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి, మరియాపురం ఉప సర్పంచ్ చిరంజీవి, కక్కెర్ల వెంకన్న, సుభాష్, నరేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా!

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి వరంగల్ గారి కోర్టులో

S.O.P. నెం. 3 ఆఫ్ 2023

పిటీషన్ :

గుడిమెళ్ళ అనసూర్య ....వాది

మరియు

గుడిమెళ్ళ సంతోష్‌కుమార్ & ఇతరులు .....ప్రతివాదులు

పైన దావా యందు గుడిమెళ్ళ అనసూర్య, నివాసం : ఇ.నెం. 17-5-350, వాటర్ ట్యాంక్ దగ్గర, కరిమాబాద్ వాది గారి భర్త అయిన కీ.శే. గుడిమెళ్ళ శేఖర్ @ రాజశేఖర్ గారి బ్యాంకు అకౌంట్ నామిని వారసురాలు అని వారసత్వ సర్టిఫికెట్ జారీ చేయవల్సిందిగా గౌరవ కోర్టు వారిని కోరియున్నది. ఈ విషయంలో ఎవరికైననూ అభ్యంతరాలు ఉన్న యెడల పై కోర్టు వారి ముందు **తేది 04-01-2024న ఉ.గం. 10.30 ని॥లకు** స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని మీ అభ్యంతరాలు తెలియజేయగలరు. లేని యెడల కేసు పరోక్షము న కోర్టు వారి నుండి ఉత్తర్వులు జారీ చేయబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//

బొమ్మరాజు అనిల్

అడ్వకేట్, కుమార్‌పల్లి, హన్మకొండ

సెల్ : 9949775131

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- **గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా**



నవతెలంగాణ-వరంగల్

ప్రజా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో విభా గాల వారిగా ప్రజావాణి దరకాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్‌పై సమీక్షించి సమర్ధవంతంగా పరిష్కరించుటకు తగుసూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని అన్నారు.

ఈనెల మూడవ శనివారంలోగా ఇంకను పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరి ష్కారం జరగాలని తెలిపారు. వింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పరిష్కారించాలని, పరిష్కారమైన తర్వాత పెండింగ్ నుండి తొలగించాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించనున్న దృష్ట్యా బల్దియాకు సంబంధించి అన్ని విభాగాల సమగ్ర సమాచారం 2014 నుండి ఇప్పటి వరకు చేపట్టిన, కొనసాగుతున్న అభివద్ది పనుల పురోగతి, పెండింగ్ పనుల వివరాలు సమర్పించాలనిన్నారు. పన్నుల వసూళ్లు పెంచడానికి ప్రత్యేక అధికారుల ను నియమిస్తామని, వసూళ్ల తీరు మెరుగుపడాలని, నీటి సరఫరా తీరుపై ఏఈల వారిగా వారి పరిధిలో ఉన్న కనెక్షన్ లు, అత్యధికంగా బకాయిఉన్న 100 మంది చెల్లింపుదారుల సమాచారంతో త్వరలో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని కమీషనర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కమీషనర్‌లు అని సుర్‌రషీద్, రవీందర్‌యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టీపీఆర్ఓ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాకాల చెరువు ఆయకట్టంతా యాసంగి సాగు నీరందించాలి

- **దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేయాలి**
- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
- **పాకాల, మాధన్నపేట చెరువుల యాసంగి తైబంది ఖరారు**



నవతెలంగాణ-నర్సంపేట

పాకాలచెరువు ఆయకట్టు అంతటికి యాసంగి సాగు నీరందించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఆర్అండ్‌బీ గెస్టు హౌజ్‌లో పాకాల, మాధన్నపేట చెరువుల కింద యాసంగి సాగు తైబందిపై నీరుపారుదల ఇంజనీరింగ్ అధికారులు, ఆయకట్టు రైతులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయకట్టు తైబందిపై సమీక్షించారు.పాకాల చెరువులో అడుగుల నీటి మట్టంఉండగా తుంగబంధం, సంగెం, మాటువీరారం, జాలుబంధం, పసునూరు కాల్వల కింద ఐదు కాల్వల కింద నిర్దేశించిన ఆయకట్టు అంతటికీ యాసంగి తైబంది ఖరారు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం 22.9 అడుగుల నీటి మట్టం ఉండగా అదనంగా దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేయాలన్నారు.450 క్యూసెక్కులు నీటిని విడుదల చేయాల్సిఉందని దేవాదుల ఎత్తిపోతల ద్వారా రోజు రెండుపంపుసెట్ మోటర్లతో నీటిని విడుదల చేస్తేనే 300 క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. ఇందుకోసం సీఈ విజయ్‌భాస్కర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగు నీరిందించేలా కాల్వల మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించారు. నీటి సామార్ధ్యాలు, ఆయకట్టు సరిపడా నీటిపై ఇంజనీర్లతో చర్చించారు. 2024 జనవరి 5న కాల్వలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు.

మాధన్నపేట పెద్ద చెరువు కింద యాసంగి తైబంది..

మాధన్నపేట పెద్ద చెరువులో 13 అడుగుల నీటిమట్టం ఉండగా పెద్ద కాల్వ కింద చెరువు మొదటి నుంచి చిమ్మినేని బుర్ర వరకు (మాధన్నపేట శివారు) 220 ఎకరాలు, నెక్కొండ రోడ్డు (సంద్ర కాల్వ నుండి పుట్టల పంపు కల్వర్టు వరకు 630 ఎకరాలు, పెద్ద కాల్వ మొత్తం 630 ఎకరాలు మొత్తంగా 850 ఎకరాలు యాసంగి సాగుకు అనువుగా తైబంది నిర్ణయించారు. దుబ్బ కాల్వ కింద యాసంగిలో క్రాప్ హాలిడేగా ప్రకటించారు. 2024 జనవరి 1వ తేది నుంచి పెద్ద కాల్వ తూము నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ సల్మాన్ రాజు, డీఈ రమేష్‌బాబు, రాంప్రసాద్, ఏఈ నితిన్, రమేష్, తహశీల్దార్‌లు, తదితర ప్రజాప్రతినిధులు, ఆయకట్టు కాల్వల రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరలయంలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి





నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామి మూలవిరాట్యులకు పంచామృత సహిత విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు బీవీఎన్‌శాస్త్రీ ఆధ్వర్యంలో వేదపండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి, అనుముల గోపాల కృష్ణమూర్తి, డింగిరి శేషపవన్‌కుమార్ కళ్యాణోత్సవ క్రతువును చేపట్టారు. వివాహ ప్రతి బంధకాలు తొలగాలని, శీఘ్రంగా వివాహము జరగాలని, సత్సంతాన సిద్ధి కలగాలని కోరుకుని భక్తులు ముడుపులు కట్టారు .గతంలో తమ కోరికలు నెరవేర్చిన స్వామికి కొందరు మొక్కులు చెల్లించుకున్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం మార్గశిర శుద్ధ షష్టిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్య స్వామికి 108 వైభవంగా అభిషేకము అర్చనలు జరిపారు. దీపావళి పండుగ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వరుడు జన్మించిన రోజు సందర్భంగా జరిగే ఈ వేడుకలను సుబ్రహ్మణ్య షష్టిని సుబ్బురాయ షష్టి అని, స్కంద షష్టి అని కూడా అంటారు. సామాన్యుల నుండి సంపన్నుల వరకు తమకు అన్ని విధాల మంచి జరగాలని ఈ పూజలు చేస్తారు. ఈ పూజా కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బోడకుంట్ల వైకుంఠం, పూజారులు గుండేటి రజిని కుమార్, పెద్దూరి శ్రీనివాస్, మార్త సందీప్, కళ్యాణ్, మోహన్, రాజేష్, ఆలయ అభివద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వాలునాయక్‌కు పెద్ది పరామర్శ



నవతెలంగాణ -నెక్కొండ

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెక్కొండ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి తేజావత్ వాలు నాయక్ సతీమణి తేజావత్ బాజీ మతి కి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపం తెలిపారు. వాలు నాయక్ ను, మడిపల్లి సర్పంచ్ తేజవత్ స్వాతి రమేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, సర్పంచులు రవి నాయక్, మహబూబ్ పాషా, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, చెన్నకేశవరెడ్డి, లింగ్యానాయక్, మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, వార్డు సభ్యుల తోటసాంబయ్య, జుట్టు కొండ వేణుగోపాల్, భాస్కర్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

నెక్ కమిటీ చైర్మన్‌గా ఆవుల చంద్రయ్య



నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ ఉమ్మడి జిల్లా జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ (నెక్) చైర్మన్ గా ఆవుల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ మండల రెడ్లవాడకు చెందిన మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య సోమవారం వరంగల్ లో జరిగిన జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ ఎన్నికల్లో చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు అడ్డి కరుణాకర్ రెడ్డి కోశాధి కారిగా కే. రాజేశ్వరరావు, సభ్యులు గా ప్రతాప్ రెడ్డి, నిశాంత్ లు ఎన్నుకున్నారు.తన ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు చెంద్రయ్య కృతజ్ఞతలు చెప్పారు.

ఏసీపీ తిరుమల్‌కు పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేట ఏసీపీ తిరుమల్ తండ్రి నారాయణ ఇటీవల మృతి చెందగా నెక్కొండ చెందిన కాంగ్రెస్ నాయకులు ఏసీపీని పరామర్శించి నారాయణ మృతికి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, జన్ను రవిలు వెంకట నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పు రం గ్రామానికి చెందిన కొల్లూరు దూడయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, మృతుని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

యువజన ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-శాయంపేట

యువకులలో దాగి ఉన్న కళ ప్రావీణ్యతను ప్రోత్సహించడానికి నిర్వహించనున్న యువజన ఉత్సవాలలో ఆసక్తి గల యువతీ, యువకులు పాల్గొనాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఈ నెల 21న ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు హన్మకొండలోని జెఎన్ఎస్‌లో నిర్వహించనున్న యు వజన ఉత్సవాల్లో ఆసక్తిగల యువకులు తమలో దాగి ఉన్న కళా ప్రావిణ్యతను, సాహిత్య సాంస్కృతిక నైపు ణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఉత్సవాలలో 18 నుండి 29 వ యస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని కోరారు. జానపద నృత్యబృందం, జానపద నత్యం, జానప ద గేయబృందం, జానపద గేయం, కథరచన, పోస్టర్ తయారీ, డిక్లమేషన్, ఫోటోగ్రఫీ పోటీలలో పాల్గొనా లని, పోటీల్లో గెలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించబడతారని, ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు ఈనెల 20 లోపు తమ పేర్లు నమోదు చేసుకొని పాల్గొనాలని తెలిపారు.

మరిన్ని వివరాలకు 9989603085, 8686731728, 8639299354, 9704839204, 9701765567 లలో సంప్రదించాలని కష్ణమూర్తి కోరారు.

షష్ఠి జాతర మహోత్సవానికి ఏర్పాట్లు

నవతెలంగాణ-పరకాల



పరకాల పట్టణంలో ఎంతో వైభవ ఉత్సవంగా షష్ఠి జాతర మహోత్సవం కన్నుల పండుగగా మూడు రోజులు జరుగుతుండడంతో స్థానిక వార్డు కౌన్సిలర్ల పర్యవేక్షణలో సోమవారం పలువీధులను మున్సిపల్ సిబ్బందిచే శుభ్రం చేయించారు. పట్టణంలోని 12 ,13, 14 వార్డు పరిధి పరిధిలోని పురవీధుల్లో షష్ఠి బోనం ఆలయ అర్చకులతో ఊరేగించడంతో పరిశు భ్రంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం వార్డు లోని పలు విధలను పరిశు భ్రం చేయించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ బండి రమ- సదానందం గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ శనగరం రజిని-నవీన్, 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి -రఘుపతి గౌడ్, అధికారులు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా : చల్లా





నవతెలంగాణ-దామెర

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూనే బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పరకాల, మున్సిపాలిటీ, నడికుడ, ఆత్మకూరు, గీసుగొండ జిడబ్ల్యూఎంసి దామెర మండలాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో దామెర మండలంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని గత రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించిందని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. ప్రజాతీర్పును గౌరవిస్తానని రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దామని, పరకాల నియోజకవర్గం లోని అభివద్ధి సంక్షేమాన్ని కొనసాగించేలా చూద్దామని అన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం తెలియజేస్తున్నానని అన్నారు. పరకాల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు బాధపడొద్దు అని అధైర్య పడవద్దని పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

పదవిలో ఉన్నా లేకపోయినా నియో జకవర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికష్టసుఖాల్లో అం డగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ ఎస్ పార్టీకి ఓడిదొడుకులు కొత్తవికావని రాను న్న రోజుల్లో పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి పగడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఉద్యమపార్టీ అని పోరాటాలు కొత్తకాదని అన్నారు .పార్టీ ఓటమి చెందిందని కార్యకర్త లు కూడా అధైర్యపడవద్దని ముందుకు కొనసాగుదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనా కష్ణమూర్తి, ఎంపీపీ కాగితాల శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకష్ణ, వైస్ఎంపీపీ జాకీర్అలీ, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా నైపుణ్యాలు పెంచడమే లక్ష్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాబోయే సంవత్సరాల్లో ఈ విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడమే ఈ టెస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ వ్యవస్థాపకులు, 60వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్‌భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ప్రతీయేటా డిసెంబర్ మాసంలో ఈ పరీక్ష ను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ పరీక్ష నిర్వహణకు సహకరించిన హెచ్ఎంలు, ఉపాధ్యాయ బృందానికి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. సర్వోదయమిత్ర మండలిట్రస్ట్ ఆధ్వర్యంలో మర్కాజి పాఠశాల, శాయంపేట్, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠ శాలల్లోని 9,10వ తరగతి చదువుతున్న సుమారు 600 మంది విద్యా ర్థులకు గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు జనరల్ నాలెడ్జిలో 100 మార్కులకుగాను టాలెంట్ టెస్ట్ ను వదాన్య జన సొసైటీ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని సర్వోదయ ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా వెల్లడించారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమైన టెస్ట్ 12 గంటలకు ముగియగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ పరీక్ష నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ వాలంటీర్స్ మోడెం రాజేష్, పిన్నింటి విజయ్ కుమార్, మద్దెల కార్తిక్, శ్రీసాయి, సాయికుమార్, కార్తికేయ, అవినాష్, రియాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు టీఎన్జీవోస్ సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు వర్ధన్నపేట శాసనసభ్యునిగా ఎన్నికైన నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పెద్దఎత్తున సన్మానంచేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం అనునిత్యం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నగర అభివద్ధి కొరకు,ప్రజల సంక్షేమం కొరకు జిల్లా మంత్రులు, శాసన సభ్యులతో కలిసి పనిచేస్తామని వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్,కత్తి రమేష్,భూక్యా రాము నాయక్,లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజీవ్, గోపి కష్ణ, ప్రణయ్, ఉదయ్ భాస్కర్, భగవాన్ రెడ్డి, అనుప్, పైడిరాజు, రమేష్, ప్రవీణ్, రాజేష్, ఎర్రప్రగడతో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి : బక్క జడ్సన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని గ్రాడ్యుయేట్లు ఓట్లు వేసి సహకరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బక్క జడ్సన్ కోరారు. నల్లగొండ నుండి గ్రాడ్యుయేట్ ఓటర్లను విద్యార్థులను, ప్రొఫెసర్లను కలుస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఉద్యమాల పేరుతో మోసం చేశారని వివరిస్తూ సోమవారం హనుమకొండలు ఎస్‌డీఎల్‌సీఈ వద్ద ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలపై 200 కుపైగా కేసులు వేశానని, ఎప్పటికప్పుడు పోరాడుతూ ఉన్నానని, రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని నీళ్లు, నిధులు, నియామకాల పట్ల పట్టించుకోలేదని ఏ ఆకాంక్ష కోసం తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డదో,ఆ కలను నెరవేర్చకుండా కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో బాగుపడ్డదని, ఈ రాష్ట్రంలో పోరాడే నాయకత్వం ఉండాలని, రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రశ్నించే గొంతు నొక్కిందని బక్క జడ్సన్ అన్నారు.రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో బక్క జడ్సన్ అనే నన్ను బలపరచాలని వరంగల్, హనుమకొండ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను, యువకులను, ప్రొఫెసర్లను, స్థానిక ప్రజలను కలిసి కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-పరకాల



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సీఐ వెంకటరత్నం కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కంచకృష్ణ (25) ఆదివారం సాయంత్రం తన మిత్రుని ద్విచక్ర వాహనంతో పరకాలకు వ్యక్తిగత పనుల మీద వచ్చి తిరిగి సుమారు రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళుతున్న క్రమంలో పరకాల-నాగారం మధ్య గుడిసెల సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి పోయారు. ప్రమాదం రాత్రిసమయంలో జరగడంతో ఎవరు గుర్తించలేదు. సోమవారం ఉదయమే బాటసారులు చూసి గుంపులుగా చేరడంతో నాగారం గ్రామానికి చెందిన కంచ రవీందర్ మలకపేట గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రజలు గుంపులుగా ఉన్నారని వెళ్లి చూసేసరికి కింద పడి ఉన్న యువకుడిని చూసి తన కుమారుడేనని వెంటనే పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా స్థానిక వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

మృతిని తండ్రి కంచ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి ఉద్యోగుల సంపూర్ణ సహకారం

- టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో, సంక్షేమ పథకాల అములులో ప్రభుత్వానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా టీఎ న్జీ వోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ కుల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని నూతన ప్రభుత్వానికి జిల్లా కార్యవర్గం తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో,సంక్షేమ పథకాల అమాలులో ప్రభు త్వానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందచే స్తామని అ న్నారు. మేనిఫెస్టోలోని ముఖ్యమైన డిమాండ్లు అయిన సిపిఎస్ రద్దు ,పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు వెంటనే ఇస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయడం జరిగినదని ప్రభుత్వ ప్రకటనతో రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కార్మికవర్గాల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ యూనియన్ పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఉద్యోగుల మిగతా సమస్యలన్నింటివి కూడా త్వరలోనే ప్రభుత్వం పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని అన్నారు.

ఉమ్మడి జిల్లా నుంచి ఎన్నికైన మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లకు నూతన శాసనసభ్యులకు జిల్లా కార్యవర్గం పక్షాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద ర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం బాధ్యులు శనిగరపు శ్యామ్ సుందర్, భూక్యా రామునాయక్, సారంగపాణి, మొయిజ్, లక్ష్మి ప్రసాద్, రాజ్యలక్ష్మి, సలీం, శ్రీనివాస్, రాజమౌళి, రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, గౌతమ్, మేరీ జయంతి, శ్రీలత, రాజీవ్, పైడి రాజు,అనూప్, గోపి కష్ణ, రమేష్, ప్రణయ్, పథ్వి, శ్రీనివాస్, కల్పన, మాధవి, రాజమణి, అశోక్, కష్ణ, భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, వెంకన్న, అలి,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రా జేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ బస్ స్టాండ్ సమీపంలోని పద్మాక్షి ఆలయం వద్ద సోమవారం బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ జ్యోతి రెడ్డి, ఐఎంఏ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ఏర్పాటు చేయగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రా జేందర్‌రెడ్డి ప్రారంభించారు. నగరంలోని మహిళలంద రూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమ నిర్వాహకులకు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులు, అంగవైక ల్యం వారికి జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో వీల్ చైర్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కేంద్రా నికి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ బృందం ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చి వారి సహకారం, తోడ్పాటు, మనోధైర్యం కల్పించడం ఎంతో స్పూర్తినిచ్చిందని ఆమె తెలిపారు. ఇక్కడ నివా స ఉంటున్నటువంటి మానసిక వికలాంగుల శోభను చూసి ఎంతో చలించిపోయినట్లు ఆమె తెలిపారు. ఒక్కసారిగా భావోద్వేగానికి గురై తన బాల్యాన్ని గుర్తు చేసుకుని తాను కూడా అనాథాశ్రమంలోనే ఉండి ఈ స్థాయికి వచ్చినట్లు కన్నీటి పర్యంతమయ్యారు.

అలాంటి తరుణంలో తాను సభ్యురాలుగా ఉన్న తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ స్పందించి అడ్వైజర్ పైళ్ల మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి పటోళ్ల, విజయ్‌పాల్‌రెడ్డి, మాదాడి భారత్ రెడ్డి బృందం సందర్శించి మానసిక వికలాంగుల శోభను ప్రత్యక్షంగా చూసి చలించిపోయి వీరికి తమ అసోసియేషన్ తరపున రూ.4.50 లక్షల నగదును నిర్వాహకులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి , నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షాహెనాజ్ సుల్తానా జయంతి

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనాథలకు దుప్పట్ల పంపిణీ





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దివంగత షాహెనాజ్ సుల్తానా జయంతి వేడుకలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, స్టేషనరీలను పంపిణీ చేశారు. జులైవాడ మసీదు నిర్మాణం, పొడగింపు కొరకై రూ. 10వేలు విరాళంగా అందజేశారు. కాజీపేట దర్గా వద్ద, కాజీపేట రైల్వేస్టేషన్‌లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ సయ్యద్ సర్ఫరాజోద్దీన్, సుభాష్ ఆర్‌సీ, లయన్ ఆర్.రమణారెడ్డి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా 'తానా' పద్యార్చన



నవతెలంగాణ-వేలేరు / నడికుడ

వేలేరు ఉన్నత పాఠశాలలో (తానా) ఉత్తర అమెరికా తెలుగు సంఘం అమ్మ, నాన్న, గురువు పద్యార్చన సోమవారం వేలేరు మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో, నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా),100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందేవిశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్ర లో తానా అధ్యక్షులు నిరంజన్ శంగవరపు, తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారన్నారు. విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 100 మందికి పైగా సామూహిక గానం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు గౌరిశెట్టి రాజన్న, అచ్చ సుదర్శన్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు వినయం విధేయత, పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు పోతుల ఉమాదేవి, బిచ్చాల సౌందర్య, బొల్లం కుమారస్వామి, ఉపాధ్యాయులు రాధిక, తబిత, దయాకర్ తదితరులు పాల్గొనగా చర్లపల్లిలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్లు బాపురావు, పరశువేణి జ్యోతి, ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తికిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి జెండా ఊపి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత జ్ఞాన సముపార్జనతో పాటు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ధృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఆటలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో రోజు వారి ప్రాక్టీస్‌తో ఆట నైపుణ్యాభివద్ధితో పాటు హృదయ స్పందన రేటును పెంచుతుందన్నారు. కండరాలను బలోపేతం చేయడానికి, కీళ్ల కదలికను స్థిరీకరించడా నికి, కీళ్ల నొప్పులను నిర్మూలించడానికి ఉపయోగ పడుతుందని చెప్పారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పింగళి రమేష్ రెడ్డి మాట్లాడుతూ అథ్లెటిక్స్ ఒక సామాజిక స్పూర్తిని మేలు కొలిపే ఆట అని ఇది మెదడును పదునుగా ఉంచుతుందన్నారు. అంతే కాకుండా మానసిక సమతుల్యతను మెరుగుపరుస్తుందన్నారు. విద్యార్థుల, యువతలో క్రీడా స్పూర్తినీ పెంపొందించేవి ఆటల పోటీ అని తెలిపారు.

ఈ ఆటల పోటీలను పురుషుల, మహిళా విభాగాల లో ఉత్సాహంగా పాల్గొని విజయ వంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ కోచ్ గౌస్, కాకతీయ యూనవర్సిటి స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ, ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫ్యాకల్టీ మహేష్, వెంకటస్వామి, హెడ్స్,డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి పాల్గొన్నారు.

వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా, రాష్ట్ర, ప్రీ- నేషనల్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిల్లో వరల్డ్ స్కిల్ కాంపిటీషన్స్-2024 ఫ్రాన్స్ లో నిర్వహించడానికి షెడ్యూల్ నిర్ణయించినట్లు ఎంప్లాయి మెంట్ జిల్లా అధికారి ఎం. మల్లయ్య తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 లోపు https//www.skillind iadigital.gov.in/home పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ వరల్డ్ స్కిల్ కాంపిటీషన్స్-2024 పోటీలో ఆసక్తి, అర్హతకలిగినా అభ్యర్థులు తమకున్న నైపుణ్యాలతో ఆటోబాడీ రిపేరు, ఆటోమొబైల్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, బేకరీ, బ్యూటీథెరపీ, సీఎన్ సీ మిల్లింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నా లజీ, ఐటీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, ఫర్‌బిజినెస్ జాయినరీ వంటి 50కి పైగా నైపుణ్యాల్లో పోటీప డవచ్చన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండను కలిసిన నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని బీఆర్ఎస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మండల కేంద్రం లో జరుగు రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్సీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పోడిశెట్టి గణేష్, పల్లేబోయిన సారయ్య, నాలికె సందీప్, బుర్ర విజయ్. జలుగురి రవి, మార్క సుదర్శన్ పాల్గొన్నారు.

నూతన ఎస్ఐని కలిసిన నాయకులు

నవతెలంగాణ-దామెర

మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన కొంక అశోను పుట్టా బిక్షపతి, వేల్పుల రాజ్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యంచాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్య సిస్తేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకొని, అభి వృద్ధి చెందుతారని విశ్వాని ఫౌండేషన్ ట్రైనర్ ఆంజ నేయులు అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో విశ్వాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ప్రతిభ పాటవాలపై కౌన్సె లింగ్ తరగతులు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయ న పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు చూపిన దారిలోని నడవాలని అన్నారు. ఉపాధ్యా యులు బోధించిన తరగతులను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విజయం సాధించడానికి ఏడుసూత్రాలను, అపజయం పొంద డానికి ఐదు సూత్రాలను బోధించారు. మత్స్యగిరి స్వామి ఆలయ ప్రధాన అర్చకులు అరుట్ల కష్ణమాచారి ఫౌండేషన్‌కు విరాళాన్ని అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మామిడి పథ్వి ట్రైనర్ ఆంజనేయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ

3

మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

సాయిబాబా గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో వివాదంలో ఉన్న స్థలం విషయంలో ఎస్సీ, బీసీ కాలనీలో నిర్మిస్తున్న సాయిబాబా మందిరం నిర్మాణాన్ని డిపిఓ రంగాచారి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితుడు ఆకుల నర్సయ్య సంబంధించిన పత్రాలను చూపించాలని, ప్రతీసారి పనులను అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. కాలనీకి సంబంధించిన స్థలంలో కాలనీ వాసులు చేస్తున్న కార్యక్రమానికి సహకరం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షుడి నాగరాజు, కార్యదర్శి భాస్కర్, సభ్యులు సాయి, శ్రీకాంత్, వెంకటేష్, చందు ,భీమయ్య, తిరుమల్లయ్య, సత్యనారాయణ, ఎల్లయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాలకుర్తి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాలకుర్తి విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గోల్డ్ మెడల్ సాధించారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 17న ఓరుగల్లు డ్రాగన్ స్కూల్ ఆఫ్ జపాన్ కరాటే అసోసియేషన్ మాస్టర్ వి. నాగ మహేష్ ఆధ్వర్యంలో కాజీపేట వాసవి కళ్యాణ మండపంలో మూడవ జాతీయస్థాయి ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ కరాటే పోటీలు నిర్వహించారు. పోటీల్లో న్యూ స్టార్ కుంగ్‌ఫూ,మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పాలకుర్తి బ్రాంచ్‌కి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారని, 12,14 సంవత్సరాలలోపు కరాటే క్రీడాకారులు కటాస్ స్పారింగ్ విభాగాలలో ఈ.రాకేష్ (గోల్డ్ మెడల్), పి.సాన్విక (గోల్డ్ మెడల్), బి.కృతిక(బ్రాంజ్)మెడల్, సిహెచ్.మణికంఠ(బ్రాంజ్) మెడల్స్ సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మెమొంటోలు, మెడల్స్ అందజేసి సత్కరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను పలువురు అభినందించారు.



ఘనంగా క్రిస్మస్ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం గౌరవంగా పండుగలు జరుపుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని, అందులో భాగంగానే ఈనెల 25న జరిగే క్రిస్మస్ పండుగను జిల్లాలో ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల క్రైస్తవ ప్రతినిధులు, రెవెన్యూ డివిజన్ అధికారులు,సంబంధిత అధికారులతో పండగ ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రార్థన మందిరాల అలంకరణ, ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతీ నియోజకవర్గానికి 1000 గిఫ్ట్‌ప్యాక్‌లు, క్రిస్మస్ విందుల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేసి నియోజకవర్గ, మండల స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా పండుగ నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, జనగామ స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, మూడు నియోజకవర్గాల క్రైస్తవ ప్రతినిధులు రాజకుమార్, థామస్, మారేపాక బాలస్వామి, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, సుహాసినిలతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. తరిగొప్పుల మండలం అక్కిరాజుపల్లి గ్రామానికి చెందిన స్వరూప రెండు పడకగదుల ఇంటిని మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. తన భర్త మరణించారని తనకు వితంతు పింఛను మంజూరుచేసి ఆదుకోవాలని రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామానికి చెందిన సంధ్య విజ్ఞప్తి చేశారు. తన భూమిని తాటి పోశయ్య, ఆగయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని, అట్టి పట్టాను రద్దు చేయాలని స్టేషనఘన్పూర్ మండలం తాటికొండకు చెందిన బొల్లం శారద అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని జనగామకు చెందిన ఎడ్ల లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తన భూమిని అక్రమంగా పట్టా చేసి కబ్జా చేశారని అట్టి పట్టాను రద్దు చేయాలని జనగామ పట్టణానికి చెందిన పులి శేఖర్ అధికారులను కోరారు. బచ్చన్నపేట మండలం ఎద్దులగూడెం గ్రామానికి రాంచంద్రం తన భూమి యొక్క సర్వే నెంబర్ తప్పుగా నమోదు అయిందని సర్వే నంబర్ సరి చేయాలని కోరారు. వివిధ శాఖలకు చెందిన 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్ పాల్గొన్నారు.

అమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పేదలతో పాటు అనాథలకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తూ వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్న అమ్మా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ సోమవారం ఝాన్సీ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఝాన్సీ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్టుకు చేయూతనిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చెరిపల్లి అశోక్, బొడ్డు కుమార్, నాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాతృ భాషను కాపాడుకోవాలి

- ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి



నవతెలంగాణ-పాలకుర్తి

అంతరించి పోతున్న మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ఆధ్వర్యంలో 100 దేశాల్లో తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరం పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో తానా, అమ్మ, నాన్న, గురువులను గౌరవించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులు వకుల బలరాం నాయక్, భవానీలతో కలిసి శోభారాణి మాట్లాడుతూ చిగురుమల్ల శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్ర అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకునేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి సామూహిక గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, నరసింహమూర్తి, అశోక్, రవి, ఉప్పలయ్య, సంజీవ్, దీపా, భవాని, శోభ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ రిటైర్డ్ డీఈ మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బండనగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ డీఈ కొప్పూరపు కృష్ణారెడ్డి (86) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌లో పలు హోదాల్లో జిల్లాల్లో పనిచేశారు. ప్రమోషన్ ద్వారా డీఈగా వరంగల్‌లో పదవీవిరమణ పొందారు. మృతునికి భార్య చంద్రమ్మ కొడుకులు, కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ శివరాత్రి కవిత, ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం తదితర నాయకులు పరామర్శించారు.

పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-లింగాలఘనపురం

గత రెండు సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలను ఆదుకునేందుకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని కళ్లెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాపర్తి రాజు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ కాలనీలో విద్యుత్ అధికారులు పేదలచే 65 వేలకు పైగా విద్యుత్ బిల్లులు కట్టించుకొని 5 నెలల నుండి విద్యుత్ సరఫరా నిలిపివేయడం సమంజసం కాదన్నారు.వెంటనే విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. మిషన్ భగీరథ నల్లాలున్నప్పటికీ నీళ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం దారుణమని, ప్రతిరోజు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.గతరెండు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేదలకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల బాధ్యులు తూటీ దేవదానం, సీపీఎం శాఖ కార్యదర్శి మబ్బు వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆతియా, సుజాత, యాదమ్మ, బిక్షపతి పాల్గొన్నారు.

జనగామ జిల్లా పేరు మారుస్తే మరో పోరాటం

- జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా పేరును మారిస్తే మరో పోరాటం చేయవలసి వస్తుందని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న జనగామ జిల్లా పేరు మార్పు అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాకి ఏఒక్కరి పేరో పెట్టి ఈ జిల్లాలో పుట్టిన మిగితా మహనీయులను అవమానించొద్దన్నారు. జనగామ జిల్లా పేరు మారిస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కులాలవారీగా ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు. జనగామ జిల్లా పేరు ఒక చారిత్రక నేపథ్యం ఉన్న పేరన్నారు. జనగామ పేరు ఇక్కడి ప్రజల చైతన్యానికి ప్రతిరూపం ఇటువంటి పేరును మార్చి సర్వాయి పాపన్న పేరు పెడతా అనడం సరైన నిర్ణయం కాదన్నారు. జనగామ జిల్లా ఎందరో పోరాటయోదులకు జన్మనిచ్చిందని, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, వీరనారి చాకలి ఐలమ్మ, బాబు దొరను నరికి చంపిన నల్ల నర్సింహులు, రజాకార్లను ఎదిరించిన షేక్ బందగి, ఉగ్గు కథ పితామహుడు చుక్క సత్తయ్య ఇలా ఎందరో బహుజన వీరులు ఇక్కడ పుట్టారన్నారు. జనగామ జిల్లాకు ఏ ఒక్కరి పేరోపెట్టి మిగితా మహనీయులను అవమనించొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, బబ్లూ, వేంపటి అజయ్, శ్రీకాంత్, సల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లి గ్రామసభలో రభస

- ప్రజా సేవ చేసి తీరుతా
- ఇంచార్జీ సర్పంచ్ విష్ణు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లి గ్రామ సభ ఇంచార్జి సర్పంచ్ బూర్ల విష్ణు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మేరకు ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ గత అభివృద్ధి పనులు చేసిన తీర్మానాలు చదివి వినిపిస్తుండగా, కొందరూ గ్రామస్థులు వాగ్వివాదానికి దిగారు. ఈఓ మాట్లాడుతుండగానే సభను రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ, లేదంటే చెక్కు పవర్ రిజర్వేషన్ ప్రాతిపదికన లేని వార్డు సభ్యుడికి ఎలా ఇస్తారని..? సర్పంచ్ ఎలా అవుతారని..? వాదనలతో సభ రసాభాసగా మారింది. ఇంతలోనే గ్రామ సభ రద్దు చేయాలని అక్కడినుండి కొందరు గ్రామస్థులు వెళ్లిపోగా, మిగిలిన వారితో గ్రామ సభ కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బూర్ల విష్ణు మాట్లాడుతూ కేవలం కొందరు రాజకీయ కుట్రలతో రిజర్వేషన్ అనుకూలంగా లేదని వారి స్వార్థం కోసం గతంలోనే ఎన్నికలు బహిష్కరించే దిశగా పావులు కదిపారని, 2019 ఫిబ్రవరిలో మరోసారి ఎన్నికలకు నోటిఫికేషన్ రాగా, జేఏసీగా అడ్డుపడే ప్రయత్నం చేశారని, గ్రామంలో 13 వార్డులకు గాను, 8వ వార్డు సభ్యుడుగా పోటీ చేసి గెలిచి, గ్రామంలో ఏకైక వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం తాను ఒక్కడిగా పంచాయతీరాజ్ చట్టం 2018-38 (3) క్లాజ్ ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్‌లు జీపీలకు ఎన్నిక కానట్లయితే 15 రోజుల వ్యవధిలోనే నియమించాల్సి ఉంటుందని నిబంధనతో 2021లో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి తనకు బాధ్యతలు ఇవ్వాలని కోరగా, సెక్షన్ 2(14) ప్రకారం సాధ్యపడదని చెప్పినప్పటికీ, అవరోధాలను అధిగమించి, మే 2023న మరోమారు హైకోర్టు ఆశ్రయించానని నవంబర్ 14న తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలని తీర్పు వెలువడిందని,ఈనెల 13న తాత్కాలిక సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు రాజకీయ కుట్రలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజల సహకారంతో గ్రామంలో అన్నివార్డుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. తనకు సహకరించే అధికారులను భయపెట్టిన పక్షంలో సీఎంని కలిసి ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. గ్రామ అభ్యున్నతికి సహకరించాల్సింది పోయి, ఇలా అభివృద్ధిని అడ్డుకోవడం సరి కాదని, ఒక్కడిగా ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొని గ్రామాన్ని తీర్చిదిద్దుతాననే విష్ణును అభినందించాల్సిందేనని పలువురు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, ఇంచార్జీ కార్యదర్శి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుమలత,ఏపీఓ ప్రేమయ్య, ఏడబ్ల్యుటీలు, ఆశాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అగౌరవం, తిరస్కరణ ఎమ్మెల్యే కడియంకు తగదు

- జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి
- అవమానించారంటూ గిరిజన ఎంపీటీసీ కంటతడి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అగౌరవం, తిరస్కరించడం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తగదని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో సోమవారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ 64 అసెంబ్లీ స్థానాలు గెలవడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు కాగా, స్టేషన్‌ఘనపూర్ నుండి కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా పోటీ చేసి కన్నుబోయి లొట్టపడ్డట్లుగా స్వల్ప మెజారిటీతో గెలిచి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలుతుందని మాట్లాడటం కడియం అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయకమునుపే చిల్పూర్ గుట్ట దేవస్థానాన్ని సందర్శించి, తొలగిన నామినేషన్ పదవులను మరచి చైర్మన్ సహకారంతో అభివృద్ధి చేసుకుందామని మాట్లాడటం, అంతేగాకుండా రాజవరం కస్తూర్బా పాఠశాలలో జిల్లా మెనూ అధికారులతో అగౌరవ పదజాలంతో మాట్లాడినట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ నాయకురాలు సింగపురం ఇందిర పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలే గానీ, మీలాగా విభజించే పాలన చేయడం మాకు లేదని, మేమంతా కలిసిపోయే గుణం కలవారమని కడియం తీరు నాటి నిజాం పాలనను తలపిస్తోందని విమర్శించారు. స్థానికులే కావాలి.. స్థానికేతరులు వద్దని ఆనాడే అన్నామని, స్థానికేతరులైతే పాలన ఇలానే ఉంటుందని ఆరోపించారు. స్థానికంగా ఓ ఎంపీటీసీ ఇంట్లో సహచర ఎంపీటీసీ, గిరిజన మహిళ మాలోతు లలిత శ్రీనివాస్‌ను అగౌరవపరిచిన తీరును ఖండిస్తున్నామన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల సుభాష్ రెడ్డి, నాయకులు నాగరబోయిన శ్రీరాములు, చింత ఎల్లయ్య అన్నేబోయిన బిక్షపతి, సింగపురం వెంకటయ్య నాగయ్య, పద్మ, ఎంపీటీసీ సింగపురం దయాకర్ మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, చింత జ్యోత్స్న, తౌటి సునీల్, ఐలపాక శ్రీనివాస్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కంటతడి పెట్టిన మహిళా ఎంపీటీసీ : మాలోతు లలిత శ్రీనివాస్

నియోజక వర్గ కేంద్రంలో ఓ ఎంపీటీసీ ఇంట్లో జరిగిన విందుకు తాము వెళ్ళామని, అక్కడే ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ వాళు ,ఎందుకొచ్చారు..? ఇంకోసారి నాకు కనబడోద్దని..? అందరి ముందూ అగౌరవపర్చారని, కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయారని బీఆర్ఎస్ పార్టీ నాయకుడో కాయన అవమానపర్చారని ఒక్కసారిగా కంటతడి పెట్టారు.

తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

కన్న తండ్రిని కర్రతో బాది చంపిన కసాయి కొడుకును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని వర్ధన్నపేట ఏసిపి డి రఘు చందర్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై శ్రీకాంత్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రఘు చందర్ మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం వ్యవసాయ భూమి వద్ద తండ్రితో కొడుకు నరసింహ గొడవ పడి క్షణికావేశంలో కర్రతో తలపై బలంగా కొట్టడంతో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి కుమార్తె రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కొడుకు నరసింహను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు.



జనగామ కళాకారులకు ఘన సన్మానం



నవతెలంగాణ-జనగామ

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక కళా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక తాడేపల్లిగూడెంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళా ఉత్సవాలలో శ్రీ శ్రీ కళా వేదిక జనగాం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్, నాట్యా చార్యులు ఉప్పలోజు కిరణ్ కుమార్, మేజిక్ ఆనంద్‌లకు ఆ సంస్థ ఛైర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికి చెందిన ఉప్పలోజు కిరణ్ కుమార్ నృత్య ప్రదర్శన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది.డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో అంతర్జాతీయ సమన్వయ కర్త జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి అధ్వర్యంలో ఈనెల డిసెంబర్ 16,17 తేదీలలో తాడేపల్లి గూడెం లో ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళా ఉత్సవాలు నిర్వహించారు.ఈ ఉత్సవాలలో 400 మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో రేషన్ డీలర్ ఇమ్మడి రాజేష్ ఖన్నా తల్లి ఇమ్మడి కౌసల్య (80) మృతి చెందగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. మృతురాలి గృహానికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు చల్ల రమేష్ రెడ్డి, జంగిలి సామి, దండ్ల ఎల్లయ్య, ఇప్ప శ్రీధర్ రెడ్డి, నూకల ముకుందా రెడ్డి, భూపాల్ రెడ్డి, మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



అసైన్డ్ భూమిపై స్టేటస్‌కో ఎత్తివేయాలి

- కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-జనగామ

బచ్చన్నపేటలోని 174 సర్వే నెంబర్ గల అసెండ్ ల్యాండ్ పై ఉన్న స్టేటస్‌కోను కలెక్టర్ వెంటనే తొలగించాలని 174 సర్వే నెంబర్ గల జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పేదలతో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్‌కోను ఎత్తివేసిన విషయంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య నిర్లక్ష్యం చేస్తున్నాడని, స్టేటస్‌కోను ఎత్తివేసి ఆభూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా 174 సర్వే నెంబరులో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి 8 ఎకరాల 10 గుంటల భూమిని జెడ్పీ వైస్ చైర్మన్ భర్త ఆయన గిరబోయిన అంజయ్య ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. కోర్టులను, రెవెన్యూ అధికారులు అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ అసైన్డ్ భూమిపై స్టేటస్‌కో తీసుకువచ్చారన్నారు. ఆ భూమిని పేదలకు పంచాలని న్యాయపోరాటం చేసిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను తన భార్యకు ఉన్న పదవిని అడ్డం పెట్టుకొని సుపారి గ్యాంగ్‌కు సుపారీ ఇచ్చి హత్య చేయించాడని ఆరోపించారు. ఈ ఘటన జరగడానికి అట్టి భూమిపై ఉన్న స్టేటస్‌కో రద్దు చేయకపోవడమే ప్రధాన కారణంగా ఉందన్నారు. అదేవిధంగా అట్టి ప్రభుత్వ అసైన్డ్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై 174 సర్వే నెంబర్ గల నాయకులతో పాటు 73 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. ఇంత జరిగినా జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. 10 రోజులలో చర్యలు తీసుకోని పక్షంలో పేదలను సమీకరించి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు పర్వతం నరసింహులు, వెంకటమ్మ యాదగిరి,రాజవ్వ, బుచ్చవ్వ, బాలరాజు, యాదగిరి, నరేష్, కరుణాకర్, అర్చన, కవిత,యాదయ్య శోభ, లక్ష్మి, పద్మ, కలమ్మ సుమలత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

- విద్యాశాఖ నోడల్ అధికారి నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, విద్యార్థినీ, విద్యార్థులను బాల కార్మికులుగా మార్చకూడదని మండల విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నరసయ్య సూచించారు. సోమవారం బడి బయట ఉన్న విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమంలో భాగంగా గూడూరు, పాలకుర్తి, చెన్నూరు, ముత్తారం కాంప్లెక్స్ పరిధిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నాలుగు కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులకు సిఆర్‌పిలకు బాధ్యత ఇచ్చామని తెలిపారు. డిసెంబర్ 11 నుండి 2024 జనవరి11వరకు నిర్వహించే బడిబయట పిల్లల సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. 5 నుండి14 సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా బడిలోనే నమోదు చేయాలని తెలిపారు. సర్వేలోవిద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో తమ పిల్లలను బడిలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి, సిఆర్పిలు సరేష్, కిషన్, సునీత, సాంబయ్య, ఐఆర్పిలు ఇందిర, విజయేందర్, తాదూరు.రమేష్, అరుణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా గుడి నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ సాయిబాబా గుడి నిర్మాణానికి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బింగి కుమారస్వామి పదివేల నూట పదహారు రూపాయలు విరాళంగా సోమవారం కమిటీకి అందించారు. మండల కేంద్రంలో తన వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చి గుడి నిర్మాణ పనులను చూసి గుడి నిర్మాణంలో నావంతు సహాయం కూడా ఉండాలని తనవంతుగా విరాళంగా అందజేశారు.



నిరుపేద కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నిరుపేద కుటుంబానికి అండగా నియోజక వర్గ మైనార్టీ యువజన నాయకులు జబ్బార్ తన దాతృత్వం చాటుకున్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన కడమంచి ఠాగూర్, స్వప్న కడునిరుపేద కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలతో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చలించి, తన వంతుగా సోమవారం కనీస సరుకులు, బియ్యంతో పాటుగా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పస్తం పృథ్వీ, రహ్మతుల్లా, ప్రభాకర్, శ్రీనివాస్, రవి, కుమార్, చింటు, ప్రదీప్, రాజు, ప్రభాస్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వచనాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు మద్దా లింగయ్య కుమారుడు సాయినవీన్ కుమార్ వివాహ రిసెప్షన్ శుభం కన్వెన్షన్ నాగోల్‌లో జరిగిన కార్యక్రమానికి జనగామ జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధాకర్



నవతెలంగాణ-రఘునాథపల్లి

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల సుధాకర్ మాదిగను నియమిస్తున్నట్లు జిల్లాఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ, బుంజూరు విజయ్ మాదిగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జేరిపోతుల సుధాకర్ మాదిగ మాట్లాడుతూతన నియామకానికి కృషి చేసిన జిల్లా ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మందకృష్ణ మాది ఆదేశాలను శిరసా వహిస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ బలోపేతానికి శక్తి మేరకు పనిచేస్తానని తెలిపారు.



పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి..!

● మరిపెడలో ఘనంగా పెన్షనర్స్ డే - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సీతారాం

నవతెలంగాణ-మరిపెడ

పాత పెన్షన్స్ విధానాన్ని కొనసాగించాలని ఆల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సీతారాం అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెన్షనర్స్ పితామహుడు నకరాజయంతి సందర్భంగా ఘనంగా పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణ రాంబాబులను ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సభలో సీతారాం పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని గత 11 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని తిరస్కరించాలని చూస్తే గద్దె దించుతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఏటిఓ నవీన్ కుమార్, ఎంపీడీవో కే.దన్ సింగ్, ఎంపీపీ అరుణ రాంబాబులు హాజరు కాగా సీనియర్ పెన్షనర్స్ వై.రామ్మూర్తి, జి.వెంకట్ రెడ్డి, ఆర్.రాములమ్మ, ఎస్.వెంకటయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, మండలాధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొడిశాల వీరయ్య, తొర్రూరు ప్రధాన కార్యదర్శి కే.వెంకటాచారి, కోశాధికారి కొమరయ్య, రాములు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారుల కష్టాలు తీర్చాలి

● సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



కేవైసీ వేలిముద్ర వేయాలని మహబూబాబాద్ జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు ప్రజలను ఆఫీసుల వద్దకు పిలవటం సరికాదని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూరు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కేవైసీని వినియోగదారుల ఇంటింటికి తిరిగి తీసుకునే నిబంధనను ఉల్లంఘిస్తూ ఆఫీసుల వద్దకు పిలిపించుకోవడాన్ని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నిరోధించాలని కోరారు. కొన్ని ఏజెన్సీలు ఉచితంగా కేవైసీ ఇవ్వకుండా డబ్బులు వసూలు చేయడం కూడా జరుగుతుందన్నారు. ప్రజల వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్న గ్యాస్ ఏజెన్సీలను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు దొంగనిద్ర నటించడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు 500 రూపాయలకే గృహ అవసరాలకు సిలిండర్ ఇస్తానన్న వాగ్దానానికి నేటి కేవైసీ తీసుకునే పనికి ఏ విధమైన సంబంధంలేదన్నారు.ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయకుండా సంబంధిత శాఖ అధికారులు మౌనం వహించటం వల్ల ప్రజలలో గందరగోళ, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీలకు తగు ఆదేశాలు ఇవ్వకపోతే వినియోగదారులతో కలిసి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, శ్రీరాం పుల్లయ్య వెంకన్న, యాకయ్య, భీమ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన పాలకమండలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లెనిన్ వత్సల్ టొప్పో ని సోమవారం మున్సిపల్‌పాలక మండలి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, మున్సిపల్ డీఈ ఉపేందర్, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్ధన్, ఏఈ సురేష్, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, గోగుల రాజు, ఈఈ క్రాంతి, మందుల రఘు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు కిట్స్ పంపిణీ

● డాక్టర్ జ్వలిత, డాక్టర్ వనకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం తీసుకుంటే వ్యాధి నివారణ జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ వనకర్ రెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో కుష్టు వ్యాధి బాధితులకు స్వీయ సంరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ కేర్ కిట్లను 16 మందికి అందజేశారు. ఈ కిట్‌లో కాటన్, అయోడిన్, హైడ్రోజన్, పెరాక్సైడ్, మల్టీ విటమిన్ టాబ్లెట్స్, కత్తెర, డెట్టాల్ తదితర వస్తువులు ఉంటాయన్నారు. ఈ కిట్టు వినియోగించడం ద్వారా వారికి అల్సర్ (పుండ్లు)నివారణ అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆశాలు ఇంటింటికి తిరిగి సర్వే చేసి రోగులను సకాలంలో గుర్తించి వైద్యం అందజేస్తే కుష్టు వ్యాధి సమూల నివారణ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరజ్, డాక్టర్ ప్రియాంక, సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సౌజన్య ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సౌజన్య ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం కళాధర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సునిత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ఈ నెల 20 నుండి ఆసిఫాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు. కళాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోరాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రవికుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటరత్నం, శ్రీనివాస్, సునీత రాణి, గోవర్ధన్, రామతార తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా పడి - ముగ్గురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని తండ ధర్మారం స్టేజి సమీపంలో మహబూబాబాద్ సూర్యాపేట 365 జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం జిల్లాలోని బయ్యారం మండలం కేంద్రానికి చెందిన కొందుమూరి వెంకటేశ్వర్లు, ఆయన భార్య ఆదిలక్ష్మి, కుమారుడు విజయ్, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హైదరాబాదులోని ఆసుపత్రికి కారులో వెళ్లి తిరిగి వస్తున్నా క్రమంలో ధర్మారం స్టేజి వద్ద ముందు టైరు ఫెయిల్ కావడంతో ఒక్కసారిగా కారు బోల్తా పడింది, ప్రాణాపాయం ఏమి జరగకుండా స్వల్ప గాయాలతో వారు బయటపడ్డారు. స్థానికులు వారిని వెంటనే బయటికి తీసి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రైతులు పాడి సంపదపై దృష్టి సారించాలి

● పశు వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర

అన్నదాతలు వ్యవసాయంతో పాటు, పాడి సంపదపై దృష్టి సారించాలని మండల ఇంచార్జి పశు వైద్యాధికారి రాజశేఖర్, తొర్రూరు బీఎంసీయూ చైర్మన్ రాసాల సమ్మయ్య అన్నారు. పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలపై రైతులు దృష్టి సారించి, ఆర్థికంగా రాణించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నుంచి గేదేలను జాగ్రత్తగా చూసుకోవాలని, పశువైద్యుల సలహాలు, సూచనల మేరకు మందులు వాడాలని రైతులకు సూచించారు.అనంతరం జీవాలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు విజయ డైరీ మేనేజర్ వెంకట నారాయణ, గ్రామ మాజీ ఎంపీటీసీ పసులేటి వెంకట్రామయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్, ఎల్‌ఎస్‌ఏ ఎల్లయ్య, గోపాలమిత్రులు యాకుబ్ పాషా, మధు, మురళి కృష్ణ, స్థానిక మిల్క్ సెంటర్ ఇంచార్జీ రంగయ్య, పాడి రైతులు రామ్మూర్తి, సమ్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను కలిసిన ఆదివాసీ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్కను ఆదివాసీ సంఘం నాయకులు ఆదివారం రాత్రి కలిసి సన్మానించి మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు, కన్వీనర్ ఈసం సుధాకర్, హైకోర్టు అడ్వకేట్ వాసం ఆనంద్, ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు శంకర్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర, బొల్లి సారయ్య తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య, ఏఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, మహబూబాబాద్ తుడుందెబ్బ ఉపాధ్యక్షులు తాటి సునీల్, ప్రధాన కార్యదర్శి పడగమంగయ్య దొర, దానసరి సుధాకర్ గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులు పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డేవిడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు మండలం దస్రు తండాకు చెందిన గుగులోత్ మోహన్ తనకు భూమికి చెందిన పట్టా పుస్తకములో తన ఫోటో కాకుండా తన భార్య ఫోటోతో పాస్‌బుక్ జారీ అయి తనకు రైతు బంధు రావడం లేదని ఫోటో మార్చి తనకు రైతు బంధు వచ్చేలా చేయాలని కోరారు. బయ్యారం మండలం కంబాలపల్లి (కొత్తూరు) గ్రామానికి చెందిన చాట్ల ముత్తమ్మ తన పేరుపై పట్టా పాసు పుస్తకం జారీ అయిన తరువాత తనకు గల భూమి అటవీకి సంబంధించినదని 1బి పహాణీని రైతు బంధు నిలిపివేశారని మరల సర్వే చేయించి తగు న్యాయం చేయాలని కోరారు. నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ వాసులు తమ గ్రామపంచాయతీ రిజర్వేషన్ 2019 సంవత్సరంలో ఎస్సీ రిజర్వుడుగా సర్పంచ్ ఎన్నిక జరిగాయి కానీ తప్పుగా జరిగిన అట్టి రిజర్వేషన్‌ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరిచేసి అంతకు ముందు జరిగిన దానిపై విచారణ జరిపించాలని కోరారు. డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన వై.పవన్ కుమార్ నాగ్‌పూర్ నుండి అమరావతి 163 హైవేలో మా గ్రామంలోని తన సర్వే నెం.481/1/1 లో ఎకరం 20 గుంటల భూమి పోతుందని కానీ నష్టపరిహారం జాబితాలో లేనందున విచారించి అట్టి సర్వే నెంబర్‌లోని తన భూమికి నష్టపరిహారం వచ్చేలా జాబితాలో తన పేరు ఉండేలా చూడాలని కోరారు. ఈ రోజు గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవిన్స్‌లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డేవిడ్, జెడ్పీ సీఈఓ రమాదేవి, డిఆర్‌డీఏ సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నించిన సీపీఐ



● సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

గత 10 ఎండ్లుగా మహబూబాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక చర్యలను, మాజీ ఎమ్మెల్యే అవినీతి పోకడలను సీపీఐ పార్టీ ప్రశ్నించి నిలదీసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశం స్థానిక వీరభవన్‌లో వరిపెల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయసారథి మాట్లాడుతూ గత 10 ఎండ్లుగా మహబూబాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ఉద్యమించిందన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అతని అనుచరులు చేసిన పోకడలను సీపీఐ పార్టీ ఎండగట్టిందన్నారు. గత 10 ఎండ్ల పాలనలో ఈ ప్రాంతంలో ప్రజలు సంతోషంగా లేరని, అందుకే ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు.ఈ నియోజకవర్గంలో సీపీఐ, కాంగ్రెస్ గెలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేసిందన్నారు. సీపీఐ కార్యకర్తలు, నాయకులు ఈ ఎన్నికల్లో నిస్వార్థంగా పనిచేశారన్నారు. గత పది ఎండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో నిస్వార్థంగా ప్రజల పక్షాన సీపీఐ పోరాటం చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఒంటెద్దు పోకడలను గత పది ఎండ్లుగా ప్రజల మధ్యన పోరాటం చేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్‌ను గెలిపించడంలో సీపీఐది ప్రత్యేక పాత్ర అన్నారు. గత 10 ఎండ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై సీపీఐ చేసిన పోరాటాల వలన వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు భారీ మెజార్టీ ఇచ్చి మురళి నాయక్ గెలిపించారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్ని విధాల అభివృద్ధి చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలన్నారు. డిసెంబర్ 26న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, పాండురంగా చారి, బండ సందీప్, చొప్పరి శేఖర్, మాలోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకి రాని అవకతవకలు..!

● గుట్టుచప్పుడు కాకుండా సోషల్ ఆడిట్ గ్రామసభ

నవతెలంగాణ-మరిపెడ



సామాజిక తనిఖీల్లో భాగంగా మరిపెడ మండలం బాల్య తండలో గుట్టుసప్పుడు కాకుండా సోమవారం సోషల్ ఆడిట్ గ్రామ సభ ఉప సర్పంచ్ గుగులోతు హరినాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామంలో 290 జాబ్ కార్డులు ఉండగా 876 మంది ఉపాధి కూలీలు ఉన్నారని, ఇందులో 500 మంది రెగ్యులర్‌గా పనికి వస్తారని రికార్డులు ద్వారా తెలిసింది. మూడు సంవత్సరాల కాలంలో 60 పనుల ద్వారా 46 లక్షల 53 వేల 759 రూపాయల విలువగల పనులు చేసినట్లు డిఆర్పి మేకల నరసింహ యాదవ్ తెలిపారు. 39 లక్షల 42 వేల, 2 రూపాయల బిల్లులు అయినట్లు పేర్కొన్నారు. గ్రామ సభకు ఉపాధి కూలీలు ఎందుకు రాలేదని కొంతమంది ప్రశ్నించగా చెప్పినా గానీ కూలీలు రావడం లేదని వారు తెలిపారు. దీంతో గ్రామస్తులు లేక సభ వెల వెల పోయింది.దీంతో ప్రశ్నించే వారు లేక గ్రామంలో జరిగిన ఉపాధి పనులల్లో అవకతవకలు వెలుగులోకి రాకుండా ఉన్న పరిస్థితి నెలకొందని కూలీలు పేర్కొన్నారు. కూలీలకు అవగాహన కల్పించకపోడంతో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులకు మూడు సంవత్సరాల తర్వాత సోషల్ ఆడిట్ చేపడితే ఏం కనపడుతుందని పలువురు ఉపాధి కూలీలు ఆడిటర్ అధికారులను ప్రశ్నించారు. భారీ వర్షాలకు గ్రామంలో పలు మట్టిరోడ్లు పరిశీలించగా కొట్టుకపోయినట్టు గుర్తించినట్లు వారు వెల్లడించారు. గ్రామంలోని రైతులకు మొక్కలు పంపిణీ చేసిన రికార్డులు లేవని సభలో స్పష్టమైంది. టేకు మొక్కల పెంపకానికి ప్రభుత్వం మూడు సంవత్సరాలు వాటి పెంపక ఖర్చులు చెల్లించాల్సి ఉండగా, 10 సంవత్సరాలైనా ఆ మొక్కలకు డబ్బులు చెల్లించనట్లు తెలిపారు.ఈ అంశంపై పలువురు ఉపాధి కూలీలులోలోన అధికారులను స్థానిక పాలక వర్గాన్ని నిలదీయలేక అసంతృప్తిని వ్యక్తం చేశారు.రికార్డుల వాడక విధానం సక్రమంగా లేదని సభలో డిఆర్పి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జరుపుల కాలు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ బానోత్ హరి నాయక్, పంచాయతీ కార్యదర్శి బి.దశరథ, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సోమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కెనాల్ మీద అక్రమ నిర్మాణం చేపట్టిన పీఎస్ఆర్ పాఠశాల యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని విద్యార్థులు అన్నారు. సోమవారం నిర్లక్ష్యం వ్యవరిహిస్తున్న ఏఈఈ, డిఈఈలపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ, వెలికట్ట గ్రామస్తుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిబిఎం 59 కెనాల్ మీద అక్రమంగా నిర్మించిన పాఠశాల ప్రవేశ ద్వారం, కెనాల్ మీద కంచెలతో నిర్మాణం చేసిన ప్రహరీని తొలగించాలని గత నాలుగు ఐదు నెలల నుండి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ఏఈఈ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరికీ ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం రాలేదని, గత పదిఏళ్ల బీఆర్ఎస్ సర్కార్‌లో ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను ఇబ్బందులు పెట్టిన సందర్భం చూశామని,నేడు ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములు విముక్తి కావాలన్నారు. డిబిఎం 59 కెనాలి కాలువ కుడివైపున 44 ఫీట్లు ఉండాల్సిన భూమి 24 ఫీట్లకే పరిమితమైందని, మిగతా భూమి దాదాపు ఒక ఎకరం పాటు దారిని పోనుగోటి సోమేశ్వరరావు కబ్జా చేయడం జరిగిందన్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు తెలిసినా కూడా చర్యలు తీసుకోవడంలో చోద్యం చేస్తున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి పోనుగోటి సోమేశ్వరరావు మీద క్రిమినల్ కేసులను నమోదు చేసి అటువైపుగా దారిని తీయాలని రైతులు వేడుకుంటున్నారు.కబ్జాచేసిన వ్యక్తి మీద చర్యలు తీసుకోకుండా అట్టి విషయం తెలియజేసిన వారిపైన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాయకులు అన్నారు. పాఠశాల విద్యార్థులు కాలువలో పడకుండా పాఠశాల బౌండరీలోనే కంచెను వేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు శుక్రవారంలోగా చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘ నాయకులే అక్రమంగా నిర్మించినటువంటి కంచెలను, పాఠశాల ప్రవేశద్వారాన్ని తొలగిస్తారని అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోతే రైతులను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బందు వెంకన్న, యాసారపు మల్లేష్ ,బంధు యాకయ్య విద్యార్థి సంఘ నాయకులు సాయి కిరణ్, హరీష్, గణేష్, ప్రణయ్, అవినాష్ పాల్గొన్నారు.



నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

అన్ని దానాల్లో కళ్ళ విద్యాదానం చాలా గొప్పదని పేద విద్యార్థుల చదువు కోసం బొబ్బిలి మహేందర్ రెడ్డి సాయం మరువలేమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే.రూపారాణి తెలిపారు. సోమవారంమండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పేదరికం అనేది శాపం కాకూడదని భావించి తమ వంతు సహాయం అందిస్తున్నానని అన్నారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఎటువంటి సహాయం అందించుట లోనైనా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే. రూపారాణి. వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ ఉపాధ్యాయులు యాకయ్య దేవేందర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-బయ్యారం



ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని జగత్రావుపేట గ్రామపంచాయతీలోని రేద్యాతండా గ్రామానికి చెందిన లూనావత్ బిచ్చా(45) అప్పుల బాధ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. తన వ్యవసాయ సేద్యానికి పెట్టుబడిగా అప్పులు తెచ్చి వాటి ఇబ్బందుల వల్ల మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నట్లు మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు



అసంఘటిత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తొర్రూర్, పెద్దవంగర మండలాల అసంఘటిత కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్షత చూపుతూ,కార్మిక హక్కులను కాలరాసాయని, అందుకే ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ని గెలిపించడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు పాటు పడే విధంగా నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు. లేని యెడల గత ప్రభుత్వం పై అన్ని రంగాల కార్మికులతో కలిసి పోరాటాలు నిర్వహించిన సీఐటీయూ ఈ ప్రభుత్వం పై కూడ అసంఘటిత కార్మికులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, పెద్దవంగర మండల కన్వీనర్ రాపోలు వీరన్న,భవన నిర్మాణ సంఘం నాయకులు ఐలయ్య, తిమ్మిడి రవి, వెంకటేశ్వర్లు, వెంకన్న, బిక్షం, నక్క మహేందర్, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నాగరాజు, సతీష్, మార్బల్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు జలీల్, ప్రైవేటు హాస్పటల్ వర్కర్స్ యూనియన్‌ఎండి నజీర్, పి.శ్రీనివాస్, కడియం ప్రవీణ్, సినిమా హాల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నరేష్, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ సభ్యులు రామస్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు

నవతెలంగాణ-తొర్రూరు



పట్టణంలోని యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్కులో గత రెండు రోజులు కొనసాగుతున్న అండర్-17 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి.ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో వరంగల్ విజేతగా నిలవగా, ఆదిలాబాద్ ద్వితీయ స్థానంలో, కరీంనగర్ తృతీయ స్థానంలో నిలిచాయి. అలాగే బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా, రన్నరప్‌గా కరీంనగర్, తృతీయ స్థానంలో వరంగల్ జట్లు నిలిచాయి. విజేతలకు ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, రాష్ట్ర ప్రతినిధులు ట్రోఫీలు అందజేశారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిలాస్‌పుర్‌లో 2024 జనవరి 2 నుంచి 6 వరకు జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు 16 మంది చొప్పున బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గంగా మోహన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు.రాష్ట్ర,జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాల అందిస్తామన్నారు. క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని, ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింపచేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు ప్రేమ్, జలగం రఘువీర్, శంకరయ్య, ముఖర్జీ, ఉస్మాన్, శ్రీనివాస్, ఆయా జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పట్ల ఆగమ్మ (106) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉండగా ఒకరు చనిపోయారు. ఇద్దరు కుమార్తెలు, నలుగురు మనవాళ్లు, ముగ్గురు మనవరాళ్లు, ముని మనవాళ్ళు, మనవరాళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిక్కు నాయక్, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాగేష్ గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్ రెడ్డిమృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వికలాంగులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు న్యాయం చేయాలని వికలాంగుల సంఘం హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వికలాంగులకు గ్రామపంచాయతీ నుండి, పార్లమెంట్ వరకు రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. అలాగే వికలాంగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం 2016 వెంటనే అమలు చేయాలని, చట్టబద్రత కల్పించాలని, వికలాంగుల బంధు పథకం ఏర్పాటు చేయాలని, వికలాంగులు వివాహం చేసుకుంటే పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీరాములు, ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీకాంత్, సంపత్, జావిద్ భాషలు పాల్గొన్నారు.

మంత్రి డాక్టర్ సీతక్కకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం గూడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి డాక్టర్ సీతక్కను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ బోల్లికొండ మధు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అర్రెం వీరాస్వామి, జిల్లా కార్యదర్శి కొమ్ములు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్, చీర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బూతు స్థాయి సేవలు కీలకం : తహసీల్దార్

నవతెలంగాణ-గూడూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బూతు స్థాయిలో అందించే సేవలు కీలకమని తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్ అన్నారు. సోమవారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో బూతు లెవెల్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో బూతు లెవెల్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి గ్రామస్థాయిలో ఓటునమోదు,చేర్పులు, మార్పులు ఓటర్ లిస్ట్ అప్డేషన్‌పై అవగాహన కల్పించారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎప్పటికప్పుడు పై అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-గార్ల



వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేటకు చెందిన వంగాల అరుణ ఇంట్లో భర్తతో గొడవ పడి ఇంట్లో ఎవరు లేని సమయంలో కుమారుడితో సహా ఇంట్లో నుండి అదృశ్యం కావడంతో భర్త వంగాల పవన్ ఎంత వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భర్త పవన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

నవతెలంగాణ
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై ఓంకార్‌యాదవ్

నవతెలంగాణ -తాడ్వాయి



వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ అన్నారు. మండలంలో గత రెండు రోజుల క్రితం 163వ జాతీయ రహదారి జలగలంచ కల్వర్టులో లారీ పడిపోగా తన సిబ్బందితో వచ్చి దాన్ని పరిశీ లించి బయటికి లాగించారు. సోమవారం ఎస్సై ఓంకార్‌యాదవ్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు మద్యం సేవించకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. నియమ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు మెలకువలు తెలుసుకొని నడపాలని తెలిపారు. ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని వాహనదారులకు సూచించారు.

కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాల యం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో సోమవారం శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా దేవస్థానం ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములతో అభిషేకం, వెండి కవచ అలం కరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, ధర్మకర్తలు కామిడీ రామ్ రెడ్డి, అడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవుడా ,ఎంపిటిసి రేవల్లి మమత, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధా న్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 41 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్.డి.ఓ. కె.సత్యపాల్ రెడ్డితో కలిసి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి.వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధా న్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (20) దరఖాస్తులు రాగా, అందులో (09) రెవెన్యూ, (02) పెన్షన్, (09) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ్ భాస్కర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, సివిల్ సప్లై అధికారి, అరవింద్ రెడ్డి, డి.యం, రాములు, సంబంధిత జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

- తాసిల్దార్ తోట రవీందర్

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రభుత్వం కొత్త ఓటర్ల నమోదు కోసం చేపడుతున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బీఎల్ఓలు వేగవంతం చేయాలని తాడ్వాయి తాసిల్దార్ తోట రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ 01 జనవరి 2024 వరకు కొత్త ఓటరు నమోదు కార్యక్రమం మరొకసారి అవకాశం కల్పించారని 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఫాం -6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ ఓటర్ నమోదు కార్యక్రమంలో బీఎల్ఓలు ఓటర్ల పేర్ల సవరణ, చనిపోయిన ఓట్లర పేర్లను తొలగించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బిఎల్వోలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్, బీఎల్వోలు సరోజన, జమున, నిర్మల, రమ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబిత ప్రీ రివిజన్ పై అవగాహన

- తహసిల్దార్ అల్లం రాజ్ కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా ఓటరు జాబితా ఫ్రీ రివిజన్‌పై బూత్ లెవెల్ అధికారులకు అవగాహ న కల్పించినట్లు తహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అల్లం రాజకుమార్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు మరియు ఓటర్ జాబితా ప్రీ రివిజన్ కార్యక్రమాలు అనగా ఒకే ఇంట్లోని ఓటరులను ఒకే పోలింగ్ స్టేషన్ లో నమోదు చేయడం, ఇతర అంశాలపై సమావేశంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇంకా బూత్ లెవెల్ అధికారుల పలు సందేహాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మమత, ఆర్ఐ రాజేందర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య తలంబ్రాలకు
రామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో వరికోత

నవతెలంగాణ-గణపురం



భద్రాచలంలోని భద్రాద్రి రామయ్య తలంబ్రాల కోసం రామదాసు రామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలంలో సోమవారం వరి కోతను కోశారు గత 5 సంవత్సరాల నుండి శ్రీరామదాసు భక్తమండలి శ్రీరాముని సేవలో తరిస్తూ భద్రాచల సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో భాగంగా క్రోధినామ సంవత్సరం శ్రీ రామ నవమి నాడు జరగబోవు సీతారాముల కల్యాణ కోసం చెల్పూర్ శ్రీ,రామదాసు భక్తమండలి సభ్యులందరూ -శ్రీ రామదాసు తిరుపతమ్మ -తిరుపతి స్వంత వ్యవసాయ క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్దలతో, వేద పండితులు ఆశీర్వచనం చేసిన వడ్లు అలికి, పంటకాలంలో మూడు పర్యాయాల పూజ, శ్రీమంతం చేసిన వరిపంటను సోమవారం ఉదయం భక్తమండలి ఆధ్వర్యాన పూజతో కోత ప్రారం భించారు. ఈ ధాన్యాన్ని భద్రాచలంలో పూజలు జరిపించి సీతారాముల కళ్యాణం కోసం వినియోగించే కోటితలంబ్రాల తయారీ కొరకు ధనుర్మాసానంతరం భక్త మండలి ఆధ్వర్యాన భక్తులకు అందించడం జరుగుతుందని శ్రీరామదాసు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు, భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తాయో సీడ్స్‌తో అధిక దిగుబడులు సాధించొచ్చు

- కంపెనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు

నవతెలంగాణ-రేగొండ



తాయో సీడ్స్ వారి టీఎస్-063 మిరపరకంతో అధిక దిగుబడులు సాధిం చవచ్చునని కంపెనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రం లోని తూముల సదయ్య రైతు మిరప తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. టీఎస్ 063 హైబ్రిడ్ సన్న రకం మిరపను ప్రజలు క్షేత్రాన్ని చూడడానికి చుట్టు పక్కల నుండి తరలివచ్చారు. తోటలో వచ్చిన అధిక దిగుబడిని చూసి సంతోషాన్ని వ్యక్తప రిచారు. ఈ సందర్భంగా రైతులతో కంపెనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు, టీఎస్ ఎం చెన్న శ్రీధర్ మాట్లాడారు. ప్రస్తుత క్లిష్ట వాతావరణ పరిస్థితులను తట్టుకొని కొమ్మ ఎండు, వేరుకొల్లు, తెగుళ్లను తట్టుకొని ఎలాంటి ముడత వైరస్ లేకుండా మిరప చేను అధిక దిగుబడిని ఇస్తుందని అన్నారు. గుబ్బ నల్లి పలు రకాల తెగుళ్లను కూడా తట్టుకొని ఎకరానికి 35 క్వింటల్లా దిగుబడిని అందిస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ కృష్ణ, కంపెనీ ప్రతినిధి రాజు, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : మంత్రి సీతక్క

- కుటుంబ సమేతంగా రామప్ప ఆలయంలో సీతక్క ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ములుగు





వనదేవతల సాక్షిగా ములుగు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని, ప్రతి గ్రామం, మండలంలోని సమస్యలు తెలుసు అని, అన్ని సమస్యలను పరిష్కరించి ములుగు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమ వారం ప్రపంచ ప్రకృతి గాంచిన రామప్ప దేవాల యాన్ని ఆమె కుటుంబ సమేతంగా దర్శించుకున్నా రు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) పి శ్రీజ మంత్రి సీతక్కకు స్వాగతం పలికారు. రుద్రేశ్వరుడిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలను వేద పండితులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిం చేలా చర్యలు చేపడతామని, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూస్తామని, ప్రజలకు సు పరిపాలన అందిస్తామని అన్నారు. జాతీయ గుర్తిం పు పొందిన రామప్ప ఆలయం, ఎంతో ప్రసిద్ధి గాంచిందని, రామప్ప ఆలయం శిథిలావస్థలో ఉన్నదని, ప్రత్యేక నిధుల ద్వారా ఆలయాన్ని మర మ్మత్తు చేయిసామని అన్నారు. అనంతరం పాలం పేటలో ప్రసాద్ పథకంలో మంజూరు చేసిన తీర్థ యాత్ర వారసత్వ అభివృద్ధి రుద్రేశ్వర దేవాలయం (రామప్ప) వద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ వ్యయం రూ. 6199.65 లక్షలు కాగా.. సంబం ధిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇప్పట వరకు నిర్మించిన పునాది స్థితిని పరిశీలించి నాణ్య తతో పనులు చేపట్టాలని అధికారులకు సూచిం చారు. పర్యాటకుల కోసం అధునాతన రీతిలో అన్ని విధాల సౌకర్యాలు ఉండేటట్లు జూన్ లోపు పూర్త య్యేలా కార్యాచరణ చేయాలన్నారు. లేబర్ ఎక్కువ మందిని వినియోగించి పనులు వేగవంతం చేయాలని టీఎస్టిడిసి అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే సత్యపాల్ రెడ్డి,వెంకటాపూర్ తాహసిల్దార్, టి ఎస్ టీడీసి ఎఈ విజయ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

- ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- వామన్ రావు దంపతుల హత్యపై విచారణ చెపిస్తాం : మంత్రి

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి మంథని నియోజకవర్గానికి విచ్చేసిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పెద్దపల్లి నుంచి మంథని వరకు అడుగ డుగునా పూల వర్షాలతో జన నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మొదటిసారి మంథనికి వచ్చిన సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, యూత్, మహిళ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కమాన్‌పూర్‌లో ఇసుకతో మంత్రి శ్రీధర్ బాబు సైకత చిత్రపటం వేయగా మంత్రి కలాకలిని తిలకించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని దుద్దిళ్ల అన్నారు. వీటిలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. ఏ ఆకాంక్షల కోసం తెలంగాణ కోరుకున్నారో వాటిని అమలు చేస్తామ న్నారు. రౌడీయిజం, గుండాయిజం, మర్డర్ పాలి టిక్స్‌కి వ్యతిరేకంగా ప్రజలు శాంతియుత వాతావ రణం కోరుకొని తీర్పునిచ్చారని తెలిపారు. ఇష్ట రాజ్యాంగ, అడ్డగోలుగా మాట్లాడే వారికి ప్రజలు బుద్ధి చెప్పినట్టుగా తెలిపారు. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాత్రదారులైన వారిపై విచారణ చేపిస్తామ న్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఖజానాను ఆర్థిక క్రమశిక్ష ణతో రెవెన్యూని సమకూర్చుకొని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఏసు అనుగ్రహం అందరిపై ఉండాలి

ఏసు అనుగ్రహం యావత్ ప్రజలపై ఉండా లని రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసు క్రీస్తు అన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల క్రీడా పోటీ లను సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవద్దుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా సంక్షే మాధికారి, పలు శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జెం డా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనం తరం జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కొద్దిసేపు సరదాగా చెస్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగులు అనేక రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను, పథకాలను సద్వినియోగం చేసుకుని అభివద్ధి చెందాలన్నారు. ఆటలల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, దాట్ల శ్రీనివాస్, కురుమల రజిత శ్రీనివాస్ ముంజాల రవీందర్ గౌడ్, బుర్ర కొమురయ్య, కే సాంబమూర్తి, రజినీకాంత్, రంజిత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

భూపాలపల్లి టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ను క్యాంప్ కార్యా లయంలోజిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం కోశాధికారి శనిగరపు భద్రయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఎమ్మెల్యేను సత్కరించి శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల సానుకూలతతో పాటు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వము పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని .ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అంకితభావంతో పని చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించ డానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా మాదిగ ఉద్యోగుల కోశాధికారి శనిగరపు భద్రయ్య, సభ్యులు పుల్ల సాంబయ్య, చిట్యాల మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, గడ్డం కొమురయ్య, టీజేఎస్ చిట్యాల మండల అధ్యక్షులు పుల్ల ప్రతాప్ పాల్గొన్నారు.



పార్కు సమస్యలు పరిష్కరించాలి

జయశంకర్ పార్కులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉదయం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ పార్కును సందర్శించి ప్రజల సౌకర్యార్థం అవస రమైన ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణ ప్రజల నిమిత్తం పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌తో పాటు పిల్లల కు అవసరమైన ఆటల ప్రాంగణాన్ని వినియోగంలోకి తేవాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, క్యాథరాజు సాంబమూర్తి, అంబాల శ్రీనివాస్ బంటుపల్లి పాల్గుణ, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలి

గణపురం : రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు, సోమవారం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడం వల్ల గిట్టుబాటు ధర వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో పాటు రైతుల అకౌంట్లో డబ్బులు జమ అవు తాయన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దు అన్నారు. మిల్లర్లు కటింగ్ పేరుతో రైతు లను మోసం చేస్తే సహించేది లేదన్నారు. వైయస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ సొసైటీ వైస్ చైర్మన్ సిరిగినేని బాపూరావు, డైరెక్టర్లు కన్నెబోయిన కుమార్ యాదవ్, రాజు గౌడ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులపై అటవీశాఖ అధికారుల దాడి

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- దాడి చేసిన ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన పల్లపు వెంకటస్వామి, కంది దుర్గయ్య, కంది బాబు లు ఒక ట్రాక్టర్ రౌతు తెచ్చుకోవడానికి అటవీకి వెళ్ళగా, అధికారులు క్రమశిక్షణారహితంగా చితక బాది, తీవ్ర గాయాల పాలు చేసి, నానా చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన చెందారు. రౌతు తీసుకోవద్దు ఇంటికి పొమ్మంటే వెళ్లే వాళ్ళమని, తినకుండానే దాడి చేశారని రోధించారు. కాయకష్టం చేసుకుని కుటుంబాలను పోషించుకునే వారమని మమ్ములను ఫారెస్ట్ అధికారులు కొట్టి పని చేసుకోకుండా చేశారని, మేము ఎలా బతకాలని రోదించారు. నేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని పరిశీలించి మాపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. అకారణంగా దాడి చేసిన పారెస్టు అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఐకేపీ ఉద్యోగులు

నవతెలంగాణ-గణపురం



గ్రామీణ అభివృద్ధిశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీక రించిన ధనసరి సీతక్కను గణపురం మండలం ఐకేపీ ఉద్యోగులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సీతక్కని కలిసిన వారిలో ఐకేపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని ప్రవీణ్ కార్యదర్శి, ఎండి ఇమామ్, జవహర్ బాబా, శకుంతల, బత్తిని శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి నియోజక వర్గ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర సత్యనారాయణ రావును తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శామ్యూల్ అధ్వర్యంలో పలు శాఖలలో పని చేస్తున్న జిల్లా గెజిటెడ్ అధికారులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... భూ పాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పర్చేందుకు అధికారుల సేవలు ఎంతో అవసరం అని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సహ కారంతో రాష్ట్రంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని ముందంజలో నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ టి శైలజ, విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ సంజీవరావు, సుధీర్ కుమార్, జాయింట్ సెక్రటరీ వి శ్రీధర్, డి సునిత, అర్ అవినాష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-గణపురం



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు సోమ వారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మీ సమస్యలు ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే గండ్ర ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్లకు పలువురి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది,రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మంథనికి తొలిసారిగా విచ్చేసిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును మండలంలోని అన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,మహిళ నాయకురాళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో సోమవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం బోకే అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, భూపాలపల్లి కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,,మాజీ ఎంపిపి ఇస్నపు రవి, సర్పంచ్ లు జగన్ నాయక్,ఇందారపు చెంద్రయ్య ఎంపిటిసి సభ్యులు నాగరాని, ప్రకాష్ రావు,నాయకులు కేశారపు చెంద్రయ్య పగడాల లింగయ్య దన్నపనేని సురేష్ రావు,ఇందారపు ప్రభాకర్,బొబ్బిలి రాజు గౌడ్, లింగన్న పేట శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సితక్కకు ఎంపీటీసీ సన్మానం

నవతెలంగాణ -కన్నాయిగూడెం



ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపొందిన తోలి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి ములుగు జిల్లా సొంత గడ్డపై వచ్చిన శుభ సంద ర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో మర్యాదపూర్వాంగా కలిసి మంత్రి సీతక్కకు కన్నాయిగూడెం మండల ఏటూర్ ఎంపీటీసీ చిట్యాల శైలజ(అరుణ్‌కుమార్) శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజబాబు,బొగ్గుల సుధాకర్, తోట విజయకుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్లకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబును సోమవారం పలువురు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ ఉన్నారు.

మంత్రి దుద్దిళ్లకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహా రాలశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంథని నియోజ కవర్గానికి మొదటిసారి విచ్చేసిన మా దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మంథనిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జీ కాత్రేవుల నవీన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ - ములుగు



ములుగు పట్టణ కేంద్రంలోని పరికరాల రవి కుమార్తె సౌమ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందింది. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశానుసరం గండ్రకోట సుధీర్ యాదవ్ సేవా ఫౌండేషన్ సభ్యులు వెళ్లి సౌమ్య కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల వెంకటేష్, శ్రవణ్, సాధిక్, రాజు, అజ్మీరా రాజు నాయక్, సతీష్, ప్రదీప్, అంజిత్, సంపత్, సందీప్, రాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

నవతెలంగాణ-ములుగు

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ కలిసి సోమవారం అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలపై మెమోరాండం అందించారు. అనంతరర టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి.దిలీప్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్లు లేక పాఠశాల పారిశుధ్యం పరిశుభ్రత చాలా అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖా తరపున గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా పారిశుధ్య కార్యక్ర మాలు, పరిశుభ్రత కార్యక్రమాలు చేయిస్తామన్నారని, ఆచరణలో ఆశించిన మేర జర గలేదని తెలిపారు. దీంతో చాలా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదులను, మరుగుదొడ్లను కూడా వారే శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. మంత్రి దృష్టిసారించి పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని వారు కోరారు.





మల్లంపల్లి ఆరోగ్య ఉప కేంద్రంను తనిఖీ

నవతెలంగాణ-ములుగు

మల్లంపల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ములుగు జిల్లా టిబి, లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పోరిక రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అనుమానిత క్షయ వ్యాధి గ్రస్తులను పరీక్షించారు. ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించాలని డాక్టర్ అన్నారు. అనంతరం మహ్మద్ గౌస్ పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. కొంత మంది పిల్లలు దగ్గు, జలుబుతో బాధపడుతుండగా వారిని పరీక్షించి మందులు అందజేశారు.

అతిథి ఆధ్యాపక పోస్ట్ భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2023-2024, విద్యా సంవత్సరానికి గాను రాజనీతి శాస్త్రంలో అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు సమర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హతలు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు పొందిన వారై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు పొంది ఉండాలని అన్నారు. సంబంధిత సబ్జెక్టులో నెట్, సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి అను భవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అర్హులైన అభ్యర్థులు మహాదేవపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22 లోపు దరఖాస్తులు 2 సెట్ల జిరాక్స్ కాపీలు సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

నేడు 'మహోత్సవ వేడుకలు'

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నేడు(మంగళవారం) మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వినయ్‌కుమార్ చార్యులు తెలిపారు. ఈమహోత్సవ వేడు కలకు భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జెడ్పీటీసీ గండ్ర పద్మ హాజరవుతున్నట్లు తెలిపారు. పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వారం రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన చంద్రశేఖర్‌ను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించిందని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రి తరలించి వారం రోజులుగా వైద్యం అందించారు. అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆదివారం చంద్రశేఖర్ ను మంగపేటకు తీసుకువచ్చి ఇంటివద్దే చికిత్స అందిస్తున్న క్రమంలో సోమావారం మధ్యాహ్నం ఆయన మతిచెందినట్లు వెల్లడించారు. చంద్రశేఖర్ గతంలో మంగపేట సర్పంచ్‌గా, ఉమాచంద్రశేఖరస్వామి దేవస్థాన చైర్మన్‌గా తన సేవలు అందించారు. స్థానిక ప్రజలకు తలలో నాలుకలాగా వ్యహరించే చంద్రశేఖర్ మరణం పట్ల ప్రజలు, పలువురు ప్రముఖులు తమ సంతాపం తెలిపారు.

బెల్ట్ బంద్ అయ్యేనా..?

- మూసివేయాలని యోచిస్తున్న ప్రభుత్వం
- మండలంలో 50కి పైగానే బెల్టు షాపులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పల్లె ప్రజలకు నిద్రలేమి రాత్రులు గడిపేలా చేస్తున్న బెల్టుషాపుల నిర్వహణకు ప్రభుత్వం కళ్లెం వేసేలా చర్యలకు ముందడుగు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులు ఎత్తివేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకు ంటున్నట్లుగా తెలుస్తోంది. మండలంలోని 15 గ్రామ పంచాయతీ పరిధిల్లో సుమారుగా 50 వరకు బెల్టు షాపులు ఉండగా రూ.వేలల్లో వ్యాపారం సాగుతోంది. పల్లెల్లో కిరాణషాపులు, హోటళ్ళలో బాహాటంగానే బెల్టు దందా నడుస్తోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులకు అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్లు తీసుకుంటూ ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో బెల్టుషాపుల పేరిట మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఏసమయంలోనైనా మద్యం అందుబాటులో ఉంచడంతో కూలీలు మొదలుకొని రైతులు, ఇతర వ్యాపారాలు చేసుకునేవారు ఇతర కష్టపడి సంపాదించిన దాంట్లో ఎక్కువశాతం తాగడానికే వెచ్చించడంతో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. వైన్స్‌లు నిర్ణీత సమయాల్లో మూసివేస్తున్న బెల్టు షాపులకు నియంత్రణ లేకపోవడంతో యువత ఎక్కు వశాతం బానిసలవుతున్నారని మహిళల నుంచి ఆవేదన వ్యక్తం అవుతోంది. దీనికి అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. బెల్టుషాపులను మూసివేయాలని పలుమార్లు మహిళలు, వివిధ సంఘాల నుంచి ఆందోళనలు, నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ చర్యలు చేపడు తున్నట్లుగా తెలుస్తోంది. బెల్టుషాపులు నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా అడుగులు వేస్తు న్నట్లుగా సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని బెల్టుషాపులు మూయించారు. కోడ్ ముగియగానే మళ్ళీ బెల్టుషాపుల దందాలకు రెక్కలొచ్చాయి. మండల వ్యాప్తంగా ఎక్కువగా తాడిచెర్ల, కాపురం పల్లి, మల్లారం, పెద్దతూండ్ల, కొయ్యూర్, రుద్రారం, ఎడ్లపల్లి, వళ్లెంకుంట, నాచారం, ఆన్‌సాన్‌పల్లి, చిన్నతూండ్ల, గాధంపల్లి, కొండంపేట గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగు తున్నాయి. బెల్టుషాపులకు సంబంధించిన అధికారుల మామూళ్ల విషయం వైన్స్ నిర్వాహకులే చూసుకు ంటున్నట్లుగా తెలుస్తోంది. పల్లెల్లో బెల్టుషాపులు మూసి వేయాలని, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మహిళ సంఘాల ప్రతినిధులు కోరు తున్నారు.

ఐఎన్‌టీయూసీ గెలుపు అవసరం : కాంపల్లి సమ్మయ్య

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



ప్రస్తుత సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) గెలవాల్సిన అవసరం ఉందని ఆ సంఘం సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సమ్మయ్య అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-5 గనిలో భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ, టీబీ జీకేఎస్‌లు ప్రైవేటీకరణను ప్రోత్సహించాయని, కార్మిక సమస్యలను గాలికి వదిలేసి పైరవీలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. గతంలో ఐఎన్‌టీయూసీ సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పోరాటాల వల్లనే సింగరేణి బిఐఎఫ్ఆర్ నుండి కాపాడబడిందని గుర్తు చేశారు. బొగ్గు బ్లాక్ ల ప్రైవేటును నిలుపుదల చేయాలన్నా, కార్మికుల సమ స్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీని గెలిపించుకోవాలన్నారు. అనం తరం సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరేందర్ ప్రసం గిస్తూ సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు చేయలేని పనులను ఐఎన్‌టీయూసీసెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ చేశారని అన్నారు. ఈనెల 27న జరగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. అనంతరం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్ మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ 6 గ్యారంటీలను వివరించి, ఐఎన్టీయూసీ గెలవగానే తక్షణమే పక్కాగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రఘుపతిరెడ్డి, సెంట్రల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి వేణుగోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు ఏ ఆగయ్య, మండ సంపత్, రత్నం సమ్మిరెడ్డి, రాజేష్ ఠాగూర్, నాగరాజు బ్రాంచ్ కార్యదర్శులు మధుకర్ రెడ్డి,రాములు, హుస్సేన్,రవి కిరణ్, ఫిట్ సెక్రెటరీలు గట్టు రాజు, పొనగంటి కృష్ణ, లక్ష్మీనా రాయణ, నాయకులు సోతుకు సమ్మయ్య, నవీన్, రాంబాబు, బండి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఏఐటీయూసీదే

నవతెలంగాణ-కోల్ బెల్ట్



చాప కింద నీరులా సింగరేణిని కబలిస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఏకైక కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మాత్రమేనని ఆ సంఘం ప్రధాన కార్య దర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే -6 గనిలో సోమవారం పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో సింగరేణిలో ఏఐటీయూసీ ద్వారానే అనేక కార్మిక చట్టాలను చేయడం జరిగిందని, గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిస్తేనే సింగరేణి మనుగడ, భవిష్యత్తు కొనసాగుతుందన్నారు. సింగరేణిలో నూతన గనులు రాకపో వడంతో రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థలో పని చేస్తున్న యువ కార్మికుల భవిష్యత్తు అంధ కారం అవుతుందన్నారు. సింగరేణిలో ప్రైవేటీకరణతో పాటు, బొగ్గు గనులు కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని విమర్శించారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్ర టరీ జి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రామ్‌చందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి తోట రామ్‌చందర్ , టెక్నీషియన్ ఇంచార్జ్ రవికుమార్, బ్రాంచ్ నాయకులు చంద్రమౌళి, కృష్ణమూర్తి, కుడుదుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్‌స్పెపెక్టర్ రాజన్న, మడ్డి సత్యనారాయణ, రాంబాబు, గణేష్, ఎం శ్రీని వాస్, ఏ వెంకటేష్, కనకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లల్లో వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి హెల్త్ వెల్‌నెస్ సెంటర్ డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సూరారంలో సోమవారం 'సోషల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ టూ న్యుమోనియా సక్సెస్‌పుల్' కార్యక్రమం నిర్వహించారు. పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల వయస్సు పిల్లల్లో న్యుమోనియా (ఆస్తమా) లక్షణాలున్న వారిని గుర్తించి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం శ్వాస కోశ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎ కె సత్యనారాయణ, ఏఎన్‌ఎంలు జి.కనకదుర్గ, ఎ.శైలజ, ఆశాలు టి.శారద, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కాళేశ్వరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కూడా ఇదే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. అయినా ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను నియమించలేదని, ఉపాధ్యాయుల మధ్య సమైక్యత లేక విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడు తున్నారని వాపోయారు. ఈసంఘటనను సుమోటోగా స్వీకరించి బాధ్యుడిపై ఎస్సీ ఎస్టీ, ఫోక్సో కేసు పెట్టాలన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే రాష్ట్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్, ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, ఆకుల లలిత తదితరులు పాల్గొన్నారు

30న జాతీయ లోక్ ఆదాలత్ : సీనియర్ సివిల్ జడ్జి మాధవి



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.మాధవి తెలిపారు. సోమవారం ములుగు బార్ అసోసియేషన్ మెంబర్స్‌తో సమావేశమై ఆమె మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు బార్ అసోసియేషన్ మెంబర్స్ సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు అత్యధిక క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకునేలా సహాయపడాలన్నారు. న్యాయ సలహా సూచనల కొరకు న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల చారి, బారాసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్,న్యాయవాదులు యమ్. వినయ్ కుమార్, యమ్ వెంకటేశ్వర్ రావు, ఆర్. బిక్సపతి, కొండి రవీందర్,కె. సునీల్ కుమార్, బి. శ్యామ్ ప్రసాద్, బి.స్వామి దాస్, మేకల మానస,పి.అర్చన, బి.నవతా,జి. రజిత పి.రవికుమార్,ఎమ్. విజయ్ కుమార్ , ఓ. రాజేందర్, బల్ల ప్రతాప్, ఎస్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బాల సదనం భవనానికి శంకుస్థాపన

బ్రెస్ట్ మిల్క్ ఎక్స్‌ప్రెషన్ పంప్స్ యూనిట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి సీతక్క



నవతెలంగాణ-ములుగు

గట్టమ్మ దేవాలయం సమీపంలోని సఖి కేంద్రం ప్రాంగణంలో బాలసదనం నూతన భవనానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం శంకు స్థాపన చేశారు. అనంతరం ములుగు ఏరియా ఆస్పత్రికిలో బ్రెస్ట్ మిల్క్ ఎక్స్‌ప్రెషన్ పంప్స్ యూనిట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఉపకరణాలను లబ్ధిదా రులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరి మితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పెంచేలా ప్రజలకు జవాబుదారితనంతో సకా లంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామీణాభివృద్ధి, మానవ సేవకు ఆస్కారమున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖకు మంత్రి గా ప్రాతినిధ్యం వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లి తండ్రులు చనిపోయి అనాథలుగా మారిన పిల్లలు, నిరాదరణకు గురవుతున్న పిల్ల లు, ఇతర అవసరాలు గల 7-18ఏండ్లలోపు బాలికలకు భోజనంతోపాటు వసతి కల్పించి వారిని ప్రయోజకులను చేసేందుకు బాల సదనాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రూ.కోటి35లక్షలతో జిల్లాకు మంజూరైన బాల సదనానికి శాశ్వత ప్రాతిపదికన నూతన భవన నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. అటవీ, గిరిజన ప్రాంతాలలో గిరిజనులు పేద పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్న వారికి పౌష్టికా హారం అందిస్తేనే చదువు కోగలరన్నారు. అర్హు లైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అందే వి ధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ములుగు సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించి త్వరితగతిన అభివృద్ధి అయ్యే విధంగా చొరవ చూపుతామని అన్నారు. గ్రామ అవస రాలకు అనుగుణంగా అభివద్ధి పనుల ప్రణాళిక తయారు చేసుకోవాలని, వాటిని సకాలంలో పూర్తి చేసుకునే దిశగా పని చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను పరిశీలిం చాలని, సమగ్ర అభివృద్ధికి అందరూ సహకరిం చాలని కోరారు. మహిళలు, పిల్లలు, దివ్యాం గులు, వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, వారి సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుం దని అన్నారు. చదువు పరంగా వివిధ అవస రాల్లో ఉన్న 15మంది పిల్లలకు రూ.1500 విలువైన స్కూల్ బ్యాగ్, స్టడీ మెటీరియల్ కిట్స్ అందించారు. అంగన్‌వాడీ టీచర్లకు సరుకులు భద్రపరచడానికి అవసరమైన టేబుల్స్, నీటి బిందెలు అందజేశారు. బదిరులైన లబ్ధిదారులకు 3వినికిడి యంత్రాలు, స్మార్ట్ ఫోన్లు, దివ్యాం గులకు 2 రెట్రో ఫిట్టెడ్ మోటార్ సైకిళ్ళు, 2 బ్యాటరీతో నడిచే చక్రాల కుర్చీలు, 3 ట్రై సైకిళ్ళ, 2 లాప్‌టాప్‌లు అందించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, డి వేణుగోపాల్, జెడ్పీటీసీ పాలెం రమణ, ఆర్డీఓ కే సత్యపాల్‌రెడ్డి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ జగదీశ్వర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, బీడబ్ల్యూఓ ప్రేమలత, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జెన్య ఫౌండేషన్ సేవలు అభినందనీయం : మంత్రి



ములుగు : ములుగు జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వి ద్యార్థుల్లో విజ్ఞాన వెలుగులు విరజిమ్మేందుకు 48 పాఠశాలలో రూ.35 లక్షల విలువజేసే గణిత, సైన్స్ ప్రయోగశాల కిట్స్ అందజేసి వి ద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఫౌండే షన్ సేవలు అభినందనీయమని మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణంలో జన్య ఫౌండేషన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన నిర్వహించిన జన్య గణిత, సైన్స్ ప్రయోగశాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వెనుకబడిన గ్రామీణ గిరి జన ప్రాంతమైన ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల్లో గణిత, విజ్ఞాన శాస్త్ర నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ ప్రయోగశాల కృత్యాలు ఉపయో గపడతాయని వారన్నారు. జన్య ఫౌండేషన్ వారిని మన ములుగు జిల్లాలో సేవలందించి కృషిచేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీ కందాల రామయ్య, గణిత ఫోరం ప్రతినిధులు ఏళ్ల మధు సూదన్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి కృషి అభి నందనీయమని అన్నారు. జిల్లాలో ప్రతిభా వంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. వారి సేవలు వినియోగించుకుని అందరు సహకరించాలని కోరారు. జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యాయ విద్యా కళాశాల పాలిటెక్నిక్ కాలేజ్ వంటి ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పి భవిష్యత్తులో ములుగు జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతానని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల కోసం ములుగు జిల్లా కేంద్రంలో జ్యోతి బాపూలే విద్యా భవన్ నిర్మిస్తామని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ మంత్రి సీతక్క సహకారంతో జిల్లాలో నాణ్యమైన విద్యను అందిస్తూ, క్షేత్రస్థాయిలో విద్యార్థులకు విద్యా ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నా రు. జన్య ఫౌండేషన్ ప్రతినిధులు సురేంద్ర కుమార్, మిలన్ నెహ్లాని, రామకష్ణ, తాన్య కార్యాలయ కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికా రులు శ్రీనివాసులు, దివాకర్, సాంబయ్య, సురేందర్, డిఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటేనే కొలువులు : ప్రిన్సిపాల్ మల్లేశం



నవతెలంగాణ-ములుగు

అరచేతిలో విశ్వ విద్యాలయం, ఎంతటి విద్యావంతులు అయినా నైపు ణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వారం స్వాగతం పలుకు తుందని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారని సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సం యుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ వారితో కలిసి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ సోమవారం ములుగు జిల్లాలో నమోదై ఉన్నా కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మల్లేశం పాల్గొని మాట్లాడారు. సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగిం చుకొని భవిష్యత్తు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ యు నాగేశ్వరావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, జి సూరిబాబు పాల్గొన్నారు. మొత్తం 115 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

వెంకటాపూర్ జర్నలిస్టుల కాలనీని
సందర్శించిన మంత్రి సీతక్క



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జర్నలిస్టులు గత కొద్దిరోజులుగా పాలంపేట గ్రామంలోని ప్రభుత్వ భూములో రేకులతో ఇంటి నిర్మాణాలు చేపట్టి శాంతియుతంగా దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఇటీవల మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం పాలంపేట గ్రామంలో ఇండ్లు వేసుకొని దీక్ష చేస్తున్న జర్నలిస్టుల కాలనీ వద్దకు చేరుకుని జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు.ఈ సంద ర్భంగా జర్నలిస్టులు సీతక్క కు పుష్ప గుచ్చ0 అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. అపంతరం సీతక్క మాట్లాడుతూ.. వెంక టాపూర్ జర్నలిస్టులతో పాటు జిల్లా లోని అన్ని మండలాల్లో జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా వెంకటాపూర్ మండలం జర్నలి స్టులు పాలంపేట గ్రామంలో వేసుకున్న గుడి సెలకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. దీంతో వెంకటాపూర్ జర్నలిస్టులు సీతక్క కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీతక్క వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు బాదం ప్రవీణ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, చెన్నోజు సూర్యనారాయణ, బండి శ్రీను, జర్నలిస్టులు బేతి సతీష్, ఒద్దుల మురళి, అలుగొండ రమేష్, మునిగల రాజు, కేతిరి భిక్షపతి, రాంగిశెట్టి రాజేందర్, పిల్లల మర్రి శివ, పిల్లలమర్రి రామ్, తీగల యుగేందర్, దేశిని వినీల్, విక్రమ్, సారంగం, అశోక్, రఫీ, రవిరాజా, ప్రశాంత్, ఇంద్రాదేవి, చంద్రమౌళి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన జగన్ మోహన్



నవతెలంగాణ- ములుగు

మంత్రి అనసూయ సీతక్కను సోమవారం ములుగులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యం లో ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు, హను మకొండ వరంగల్ జిల్లాల కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పూల మొక్క అందజేశారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలన్నింటిని గెజిటెడ్ అధికారులు ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు టీఎన్జీవో సంఘం నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. హౌసింగ్ సొసైటీ ద్వారా వెనుకబడిన ములుగు జిల్లాలో గెజిటెడ్ అధికారులకు ఇండ్ల స్థలాలు సమకూ ర్చేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు డి మురళీధర్‌రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షుడు వెంకయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి దామోదర స్వామి, కోశాధికారి సంతోష్, ఆస్నాల శ్రీనివాస్, రామచంద్ర రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జెడ్పీ, ఎంపీపీ, మినిస్టరియల్ ఉద్యోగులు



నవతెలంగాణ- ములుగు

పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్కలు సోమవారం ములుగు జిల్లా జెడ్పీ పరిధిలోని జెడ్పీ ఎంపీపీ, పాఠశాలలో,పిఆర్ ఇంజనీరింగ్ పనిచేయుచున్న మినిస్టీరియల్ ఉద్యోగులు తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ పక్షాన మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి, వినిత్ కుమార్, జెడ్పీ సూపరింటెండెంట్ సుధాకర్,ఎంపిపి ములుగు సూపరింటెండెంట్ శ్రీ.భాస్కర్, స్టేట్ కౌన్సిలర్లు రాజేందర్,వినాయక్, ఉపాధ్యక్షులు విఠల్ రాజు,ఇక్బల్, కోశాధికారి బాలాజీ విశ్వనాథ్, జాయింట్ సెక్రటరీ వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు లక్ష్మీ, సౌమ్య రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.





తమిళనాడులో భారీ వర్షాలు

వరదలతో అతలాకుతలం

- పలు ప్రాంతాలు జలమయం
- విరిగిన కొండచరియలు
- 4 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలు బంద్
- రాబోయే ఏడు రోజులూ భారీ వర్షాలు : ఐఎండీ

చెన్నై : తమిళనాడును భారీ వర్షాలు ముంచెస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వరదలు అనేక ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. పలు చోట్ల కొండచరియాలు విరిగిపడ్డాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తిరునెల్వేలి, తూత్తుకుడి, కన్యాకుమారి, తెన్‌కాశి అనే నాలుగు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులకు సెలవు ప్రకటించింది. సోమవారం ఉదయం కూడా తమిళనాడులోని దక్షిణ ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రాబోయే ఏడు రోజుల పాటు రాష్ట్రానికి 'భారీ వర్షాల హెచ్చరికను జారీ చేసింది.

తూత్తుకుడి జిల్లాలోని తిరుచెందూర్, సత్తంకుళం స్టేషన్లలో గత 24 గంటల్లో 606 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, తిరునెల్వేలిలోని పాలయంకోట్టై స్టేషన్‌లో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం ఉదయం 10 గంటల వరకు మధురై, విరుదునగర్, తేని జిల్లాల్లోని కొన్ని చోట్ల ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. తూత్తుకుడి, దిండిగల్, కోయంబత్తూర్, తిరుప్పూర్ జిల్లాల్లోని పలు ప్రదేశాలపై వాతావరణ సంస్థ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.కోవిల్‌పట్టి ప్రాంతంలోని 40 సరస్సులు నిండు కుండలా ఉన్నాయి. కోవిల్‌పట్టి పంచాయతీలోని 40 చెరువులు నిండాయి.

రెండు సరస్సులు దెబ్బతిన్నాయి. మేము ఇతర సరస్సులను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తూత్తుకుడి జిల్లా జిల్లా అభివృద్ధి అధికారి రాజేష్ తెలిపారు. తిరునెల్వేలి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కుర్తాళం, మణిముత్తారు జలపాతాలు పొంగిపొర్లుతున్నాయి. నీలగిరి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఊటీలో కొండచరియలు విరిగిపడిన సంఘటనలు నమోదయ్యాయి. తూత్తుకుడిలో పలుచోట్ల వరదలు పొంగిపొర్లుతున్నాయి.

దీంతో ఇక్కడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. "ముందుజాగ్రత్త చర్యగా, కన్యాకుమారి, తిరునల్వేలి, టుటికోరిన్, తెన్కాసి జిల్లాల్లో 250 రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు (ఎస్డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని (ఎన్డీఆర్ఎఫ్) మోహరించారు. రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు చెందిన మరికొంత మంది సభ్యులు నేడు తెన్‌కాసి జిల్లాకు రానున్నారు. నేను కూడా వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తాను" అని తమిళనాడు రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ మంత్రి కెకెఎస్ఎస్ఆర్ రామచంద్రన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు (మంత్రి, ఐఏఎస్ అధికారులు) అక్కడికక్కడే ఉండి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారని ఆయన చెప్పారు. తిరునల్వేలిలో 19, కన్యాకుమారిలో 4, తూత్తుకుడిలో 2, తెన్కాసి జిల్లాలో ఒక శిబిరంతో సహా వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి వివిధ జిల్లాల్లో సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు.

ప్రజావాణి నోడల్ అధికారిగా హరిచందన

- జీఏడీ కార్యదర్శిగా కె నిర్మల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. సోమవారం మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయూష్ శాఖ డైరెక్టర్‌గా ఉన్న హరిచందన దాసరిని పురపాలక శాఖ డైరెక్టర్‌గా, ప్రజావాణి నోడల్ అధికారిగా బదిలీ చేశారు. పీఈ శాఖ కార్యదర్శిగా ఉన్న కె నిర్మలను సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

ఆసిఫాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలు నిర్వహించి, ఎస్టీ మహిళను ఎన్నుకునేలా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం హైదారాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి సి.పార్థసారథికి ఆయన పిర్యాదు చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ మెన్ పదవికి ఎస్టీ (మహిళ) కు రిజర్వ్ చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా చైర్మెన్ గా ఎంపిక చేయటం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ, గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రముఖ ఇటాలియన్ తత్వవేత్త ఆంటోనియో నెగ్రీ మృతి



పారిస్ : ప్రముఖ ఇటాలియన్ తత్వవేత్త ఆంటోనియో నెగ్రీ (టోనీ, 60) మరణించారు. శనివారం పారిస్‌లోని నివాసంలో మరణించినట్లు ఆయన భార్య మరియు తత్వవేత్త జుడిత్ రెవెల్ సోమవారం ప్రకటించారు. సైద్ధాంతిక రచనలతో పాటు కార్మిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. కార్మికుల కోసం Potere Operaio (వర్కర్స్ పవర్) సంస్థను స్థాపించారు. నెగ్రీ రచించిన పుస్తకం ఎంపైర్ (ఎంపైర్) పలు విమర్శలను ఎదుర్కొంది.

నెగ్రీ ఆగష్టు 1, 1933న ఇటలీలోని పాడువాలో జన్మించాడు. అతను పాడువా , పారిస్ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్. నెగ్రీ 1956లో ఇటాలియన్ సోషలిస్ట్ పార్టీలో సభ్యుడయ్యాడు. 1969లో 'పొటెరే ఒపెరాయో' అనే రాజకీయ సమూహంలో చేరాడు. స్థాపించబడింది 1973లో స్థాపించిన ఈ సంస్థ అనంతరం రద్దు చేయబడింది. తీవ్రవాద సంస్థ రెడ్ బ్రిగేడ్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై నెగ్రీని అరెస్టయ్యాడు. 1978లో క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు ఆల్డో మోరోను కిడ్నాప్ చేసి హత్య చేయడంతో సహా అనేక ఆరోపణలపై 13 సంవత్సరాలకు పైగా జైలు శిక్ష అనుభవించారు.

భారత్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా రూవెన్ అజార్



జెరూలేసం : భారత్‌లో ఇజ్రాయిల్ నూతన రాయబారిగా రూవెన్ అజార్‌ను నియమించారు. ఈ నియామానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆదివారం ఆమోదం తెలిపింది. అలాగే శ్రీలంక, భూటాన్‌లకు కూడా రూవెన్ అజార్ ప్రవాస రాయబారిగా వ్యవహరిస్తారని ఇజ్రాయిల్ ప్రభుత్వం తెలిపింది. అజార్ ప్రస్తుతం రొమేనియాలో ఇజ్రాయిల్ రాయబారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీలో ఆయన ఎప్పుడు బాధ్యతలు స్వీకరిస్తారో ఇంకా వెల్లడికాలేదు. అజార్ 2014 నుంచి 2018 వరకూ అమెరికాలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయంలో ఉప రాయబారిగా పనిచేశారు. అజార్ అర్జెంటీనాలో జన్మించారు. 13 ఏళ్ల వయస్సులో కుటుంబంతో కలిసి ఇజ్రాయిల్‌కు వలస వచ్చారు. హిబ్రూ విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ సంబంధాల అంశంలో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు.

ఏ నెట్‌వర్క్‌నైనా కేంద్రం స్వాధీనం చేసుకోవచ్చు

ముసాయిదా బిల్లు



న్యూఢిల్లీ : ప్రజల భద్రతా ప్రయోజనాల కోసం, అత్యవసర పరిస్థితుల్లో ఏ టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌నైనా కేంద్రం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవచ్చు. ఈమేరకు కేంద్రం సోమవారం లోక్‌సభలో టెలికమ్యూనికేషన్ బిల్లు 2023 ముసాయిదాను ప్రవేశపెట్టింది. గతవారం పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై ప్రతిపక్షాల నిరసనల మధ్య కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ బిల్లుని ప్రవేశపెట్టారు.

విపత్తు నిర్వహణతో పాటు ఏదైనా అత్యవసర ప రిస్థితి తలెత్తినపుడు ప్రజల భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అధికారి నోటిఫికేషన్ ద్వారా అధీకృత సంస్థ నుండి ఏదైనా టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ని తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవచ్చని ముసాయిదా పేర్కొం టోంది. ప్రజల భద్రత పేరుతో ఇంటర్నెట్‌ను నిలిపివేయవచ్చని తెలిపింది. చట్టవిరుద్ధంగా మెసేజ్‌లను అడ్డుకుంటే మూడేండ్ల వరకు జైలుశిక్ష, రూ. 2 కోట్ల వరకు జరిమానా విధించవచ్చు లేదా ఏకకాలంలో రెండూ విధించే అవకాశం ఉందని వెల్లడించింది. అలాగే టెలికాం వివాదాల పరిష్కారం మరియు అప్పిలేట్ ట్రిబ్యునల్స్ రూపొందించేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్ 1933 మరియు టెలిగ్రాఫ్ వైర్స్ (చట్టవిరుద్ధమైన స్వాధీనం) స్థానంలో గతవారం ఈ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చట్టాలలో కొన్ని 138 ఏండ్ల నాటివని, కమ్యూనికేషన్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో కొత్త చట్టం అసవరమని ప్రభుత్వం వాదిస్తోంది.

ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టేయాలి

- హైకోర్టులో మాజీ మంత్రి మల్లారెడ్డి పిటీషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజనుల భూముల్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ తనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిని ప్రజాప్రతినిధులపై కేసులు విచారణ చేసే కోర్టు విచారణ చేయాలని జస్టిస్ కె సురేందర్ చెప్పారు. దీంతో సోమవారం విచారణకు నోచుకోలేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై కేసు ఉంటే వాటిని జస్టిస్ లక్ష్మణ్ విచారణ చేస్తారు. ఆయన ముందుకు త్వరలోనే విచారణకు రానుంది. కేశవాపురం గ్రామంలో గిరిజనుల భూములు కబ్జా చేశారన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో తనపై పోలీసులు పెట్టిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ మల్లారెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు.

సింగరేణి ఎన్నికలను వాయిదా వేయండి : హైకోర్టులో పిటీషన్ దాఖలు

సింగరేణి కార్మిక సంఘ ఎన్నికలు వాయిదా కోరుతూ దాఖలైన పిటీషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ గుర్తింపు యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. కేంద్ర కార్మిక శాఖ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి, నవంబర్ 30లోపు ఓటర్ల జాబితా సిద్ధం చేసి, ఈనెల 27న ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికలు వాయిదా వేయాలని మేనేజ్‌మెంట్ పిటీషన్ వేసింది.

హాస్టళ్లలో వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్లలో ప్రస్తుతం ఉన్న వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మూడు వారాల్లోగా వివరాలు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ సోమవారం ఆదేశించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్-2018 ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో వసతులు కల్పించడం లేదనీ, బాత్రూంలు, టాయిలెట్లు వంటి కనీస వసతుల్లేవంటూ హైదరాబాద్‌కు చెందిన కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. వసతుల ఏర్పాటుపై నివేదిక అందజేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

న్యాయవాది శ్రీనివాస్‌పై కేసు వివరాలు కోరిన హైకోర్టు

ఇబ్రహీంపట్నం కోర్టు మేజిస్ట్రేట్, ఆ తర్వాత అక్కడి లాయర్లపై అనుచితంగా వ్యాఖ్యలు చేశారనే కేసులో లాయర్ శ్రీనివాస్‌పై విచారణ చేపట్టి స్థాయీ నివేదిక ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలో డివిజన్ బెంచ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను నెల రోజులకు వాయిదా వేసింది. కోర్టు హాల్‌లో, తర్వాత తన పట్ల న్యాయవాది శ్రీనివాస్ అనుచిత ప్రవర్తనపై ఇబ్రహీంపట్నం 16వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ 2022, డిసెంబర్ 19న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిని హైకోర్టు సుమోటో పిటిషన్‌గా పరిగణించి విచారించింది. శ్రీనివాస్ మెంబర్‌షిప్ రద్దు చేస్తున్నట్టు బార్ కౌన్సిల్ లాయర్ చెప్పారు. అయితే, పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసు పరిస్థితి ఏంటో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది.

సంప్రదాయవాద రాజ్యాంగాన్ని తిరస్కరించిన చిలీ ఓటర్లు



శాంటియాగో : సంప్రదాయవాదంతో రచించిన రాజ్యాంగాన్ని చిలీ ఓటర్లు తిరస్కరించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన ఓటింగ్‌లో ప్రతిపాదిత సంప్రదాయవాద రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుమారు 55.8 శాతం మంది ఓటు వేశారు. అనుకూలంగా 44.2 శాతం మంది మాత్రమే ఓటు వేశారు. లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగాన్ని ఏడాది క్రితం తిరస్కరించిన ఓటర్లు తాజాగా సంప్రదాయవాద రాజ్యాంగాన్ని తిరస్కరించారు. లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ప్రగతిశీల చార్టర్‌ల్లో ఒకటిగా పేర్కొనబడింది. మరోవైపు ఈ ప్రతిపాదిత సంప్రదాయ రాజ్యాంగంపై తొలి నుంచి అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ రాజ్యాంగం స్వేచ్ఛా మార్కెట్‌కు అనుకూలంగా ఉందని, ప్రజా సంక్షేమ కార్యక్రమంలో ప్రభుత్వ జోక్యాన్ని తగ్గిస్తుందని, మహిళా హక్కులను పరిమితం చేసేవిధంగా ఉందని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా గర్భస్రావం పూర్తిగా చట్టవిరుద్ధం అవుతుందని కొంత మంది హెచ్చరించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న, సమాజానికి పెద్ద ప్రమాదంగా భావించని ఖైదీలను గృహ నిర్బంధానికి పరిమితం చేయడానికి ఈ రాజ్యాంగం అవకాశం కల్పిస్తుంది. ప్రతిపాదిత రాజ్యాంగాన్ని ప్రజలు తిరస్కరించిన నేపథ్యంలో ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తవద్దని ప్రభుత్వానికి కన్జర్వేటివ్ ఇండిపెండెంట్ డెమోక్రటిక్ యూనియన్ పార్టీ నాయకులు జేవియర్ మకాయా విజ్ఞప్తి చేశారు. చిలీలో 2019 నుంచి కొత్త రాజ్యాంగాన్ని రచించే ప్రక్రియ ప్రారంభమయింది. 2022లో జరిగిన ఓటింగ్‌లో లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగానికి వ్యతిరేకంగా 62 శాతం మంది ఓటు వేశారు.

నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సంతానోత్పత్తి సదస్సు

నవతెలంగాణ-హైదరాబాద్



భారతదేశంలోని అతిపెద్ద ఫెర్టిలిటీ చైన్ హాస్పిటల్స్‌ ఒకటైన నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కూకట్పల్లి సహకారంతో, సహాయక పునరుత్పత్తి సాంకేతికతలలో పురోగతితో పాటుగా పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తి గురించి చర్చించడానికి నిరంతర వైద్య విద్యా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సంతానోత్పత్తికి సంబంధించి విటమిన్ డి, సంతానోత్పత్తిలో దాని పాత్ర, ఐవిఎఫ్ ల్యాబ్లోని సాంకేతికత, థైరాయిడ్ సమస్యలు, పీసీఓఎస్ వంటి ఎండోక్రైన్ సమస్యలు మరియు సంతానోత్పత్తితో దాని సంబంధం వంటి వివిధ సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 17న హైదరాబాద్ లోని హెరీటల్ సితార గ్రాండ్లో జరిగింది.

స్మార్ట్ లాక్ స్క్రీన్లపై బిగ్బాస్ ఉత్సాహాన్ని తీసుకువచ్చిన గ్లాన్స్

నవతెలంగాణ-హైదరాబాద్

స్మార్ట్ లాక్ స్క్రీన్ ప్లాట్ఫారమ్ గ్లాన్స్, అతిపెద్ద లైవ్లో బిగ్ బాస్ ప్రపంచం నుండి అన్ని తాజా గాసిప్లు, తెరవెనుక స్కూప్లను అన్లాక్ చేయడానికి ఒక కీ తోడ్పడుతుంది. ఇది మీ కోసం మాత్రమే కాదు, 200 కంటే ఎక్కువ స్మార్ట్ మిలియన్ లాక్ స్క్రీన్లు కూడా ఈ యాక్షన్ స్వీకరిస్తున్నాయి. ఈ సీజన్ రియాలిటీ షో థీమ్ ' దిల్, దిమాగ్ ఔర్ దమ్', బిగ్ బాస్ హౌస్ ఈ సీజన్ గేమ్ ఛేంజర్గా మారిన మూడు విభిన్న గదులను కలిగి ఉంది. మరింత ఉత్తేజకరమైన విషయం ఏమిటంటే, బిగ్ బాస్ చరిత్రలో మొదటిసారిగా, 'దిమాగ్' గదిలో గ్లాన్స్ స్మార్ట్ లాక్ స్క్రీన్ జీవిత- పరిమాణ ఇన్స్టాలేషన్ను కలిగి ఉంది. ఇది ప్రత్యర్థులకు బాహ్య సమాచారాన్ని పొందేలా చేస్తుంది, వారు మునుపెన్నడూ లేనంత తెలివిగా వ్యూహరచన చేయడానికి మరియు ఆడటానికి వీలు కల్పిస్తుంది.

ఓటర్ ఎడ్యుకేషన్ డ్రైవ్ ప్రారంభించిన సిటిజన్స్ టౌన్ హాల్

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రాంతీయ కంటెంట్, అప్ స్కిల్లింగ్ ప్లాట్ఫారమ్, జోష్ టాక్స్, మెటా సహకారంతో ఇటీవలి రాష్ట్ర ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని కేజీ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సిటిజన్స్ టౌన్ హాల్ ఓటర్ ఎడ్యుకేషన్ డ్రైవ్ను నిర్వహించింది. తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం అభ్యున్నతికి ఓటరు అవగాహన చాలా కీలకమన్నారు. సిటిజన్ టౌన్ హాల్ ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించడంలో జోష్ టాక్స్, మెటాల మధ్య సహకారం ప్రశంసనీయమన్నారు. మన దేశ ప్రజాస్వామ్య ప్రకృతి దృశ్యాన్ని తీర్చిదిద్దడంలో యువత కీలకపాత్ర పోషించనున్నారని అన్నారు. జోష్ టాక్స్ సీఈఓ, సహ వ్యవస్థాపకురాలు సుప్రియా పాల మాట్లాడుతూ, సామాజిక మార్పునకు నాయకత్వం వహిం చడంలో యువతరానికి సాధికారత కల్పించడం జోష్ టాక్స్ ఈ మిషన్లో అత్యంత కీలకమన్నారు.

50 వేల మంది ఆంధ్రా విద్యార్థులకు మెల్బోర్న్ వర్సిటీ స్పాన్సర్షిప్

నవతెలంగాణ-హైదరాబాద్

9-12 తరగతుల్లోని 50,000 కంటే ఎక్కువ మంది భారతీయ పాఠశాల విద్యార్థులు సామాజిక చలనశీలత, కెరీర్ పురోగతిని ప్రోత్సహించడానికి పాఠశాలల ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ నుండి ప్రయోజనం పొందనున్నారు. మెల్బోర్న్ విశ్వవిద్యాలయం పరివర్తనాత్మక చొరవను విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్లోని కమ్యూనిటీ, ప్రభుత్వ భాగస్వాములతో చేరింది. పాఠశాలల ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ విద్యార్థుల పాఠ్యాంశాల్లో కలిసిపోతుంది. సానుకూల మనస్తత్వశాస్త్రం, కోచింగ్తో కూడిన మాడ్యూల్లు తమను తాము అర్థం చేసుకోవడంలో సహాయపడతాయి. వారికి ఆసక్తిని కలిగించే కెరీర్ మార్గాలను, వారి కమ్యూనిటీలకు ఉపయోగపడతాయి. గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ అందించే కార్యక్రమానికి మద్దతుగా ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం, జోన్ 7లోని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్టు, రోటరీ ఇండియా లిటరసీ మిషన్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్లో భాగస్వామ్యం పొందింది.


బ్రాండ్ పొడిగింపు అర్హత మార్గదర్శకాలను బలపరుస్తున్న ఏఎస్ సీఐ

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రకటనలు చేయడం చట్టం ద్వారా నిషేధించబడిన నియంత్రిత వర్గం కింద క్వాలిఫికేషన్ ఆఫ్ బ్రాండ్ ఎక్స్ టె న్షన్-ప్రోడక్ట్స్ అండ్ సర్వీసెస్ కు సంబంధించి తన మార్గదర్శకాలను అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అప్డేట్ చేసింది. ఈ సవరణలు ఏస్ సీఐ కోడ్ అధ్యాయం 3 క్లాజ్ 3.6 (ఏ)లో వివరించబడ్డాయి. ఇందులో ప్రకటనల ఖర్చులు పొడిగింపు అమ్మకాల టర్నోవర్కు అనులోమానుపాతంలో ఉండాలి, బ్రాండ్ ఎక్స్ టెన్షన్ కింద వేరియంట్ల పరిగణన, ప్రఖ్యాత సీఏ సంస్థలచే సర్టిఫికేషన్ ఉండాలి. నియంత్రిత వర్గాల్లో ఒకదానిలో ఉన్న మాతృ బ్రాండ్ బ్రాండ్ పొడిగింపు నవీకరించబడిన అర్హతలను అందుకోకపోతే ఏఎస్ సీఐ దానిని నిజమైన పొడిగింపుగా పరిగణించదు. ఈసందర్భంగా ఏఎస్సీఐ సీఈఓ సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ మాట్లాడుతూ... వినియోగదారుల రక్షణ, నైతిక ప్రకటనల పట్ల తమ కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా ఏఎస్ సీఐ ఈ కొత్త చేర్పులను ప్రవేశపెట్టిందన్నారు. బ్రాండ్ పొడిగింపు మార్గదర్శకాలు, నియంత్రిత వర్గాల్లో ప్రకటనల కోసం సరోగేట్లుగా బ్రాండ్ పొడిగింపులను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి ఈ చర్యలు చాలా అవసరమన్నారు. ఈ మార్గదర్శకాలు పరిశ్రమలో ప్రకటనల సమగ్రతను బలోపేతం చేస్తాయని తాము నమ్ముతున్నామన్నారు.

ఎక్స్ కాన్ 2023లో మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్వారా టిప్పర్ విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్



మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీం ద్రా యొక్క ట్రక్ అండ్ బస్ డివిజన్ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ డివిజన్ ఆవిష్కరణ మరియు విశ్వసనీయత పట్ల తమ నిబద్ధతను ప్రదర్శిస్తూ ఎక్స్కాన్ 2023 లో సరికొత్త ఆఫరింగ్ ను విడుదల చేశాయి. నయా ఇండియా కా నయా టిప్పర్ మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్వారా టిప్పర్ మరియు నూతన సిఈవిఎస్ శ్రేణి నిర్మాణ పరిక రాలు వాటి సంబంధిత వర్గాలలో ప్రమాణాలను పునర్నిర్వచించ టానికి సెట్ చేయబడ్డాయి, ఇవి అధునాతన ఫీచర్లు కలిగి ఉండటం తో పాటుగా తాజా పరిశ్రమ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ద లో మ హీంద్రా స్టాల్ ఓడి 67 వద్ద, రోడ్మాస్టర్ మరియు ఎర్త్మాస్టర్ వంటి మహీంద్రా యొక్క మొత్తం శ్రేణి బిఎస్వి నిర్మాణ పరికరాలు, అలాగే మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్వారా 35 టిప్పర్ మహీంద్రా బ్లాజో ఎక్స్ 28 ట్రాన్సిట్ మిక్సర్, 6 కెఎల్తో కూడిన వురి 10 ఫ్యూయల్ బౌసర్ మయో లోడ్కింగ్ ఆప్టిమో టిప్పర్ వంటి విస్తృతమైన ట్రక్ శ్రేణి ప్రదర్శనలో ఉన్నాయి. మహీంద్రా తమ కొత్త కాన్సెప్ట్ లిఫ్ట్మాస్టర్ కాంపాక్ట్ క్రేన్ ను కూడా ప్రదర్శించింది. లోడింగ్ మరియు హాలింగ్ సామర్థ్యంతో కూడిన ఈ క్రేన్ నిర్మాణ అవసరాలకు బహుముఖ పరిష్కారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ శ్రీ జలజ్ గుప్తా మాట్లాడుతూ, అత్యాధునిక ఉత్పత్తులు మరియు సాంకేతికతలను పరిచయం చేయడానికి మా స్థిరమైన ప్రయత్నాలు, స్థానిక తయారీకి దాని ప్రాధాన్యతతో పాటు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి కంపెనీ యొక్క బలమైన మద్దతును ఉదాహరించాయి. మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్వారా టిప్పర్మరియు కొత్త సిఈవిఎస్ శ్రేణి నిర్మాణ పరికరాల పరిచయం, వాణిజ్య వాహనం మరియు నిర్మాణ పరికరాల విభాగం పట్ల మహీంద్రా యొక్క నిబద్ధతను వునరుద్ఘాటిస్తుంది అనివివరించారు.